
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :281 | ఖమ్మం | సోమవారం, నవంబర్ 25, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

# డేటా ఎంట్రీ కీలకం

## ఎలాంటి మిస్టేక్స్‌కు చాన్స్ ఇవ్వకండి

డోర్ లాక్, వలసల వివరాలను సేకరించండి

ఇంటి వద్ద ఎవరూ లేకపోతే ఫోన్ కాల్ చేయండి

- హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలపై ఫోకస్
- ఆహారం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి
- త్వరలో ప్రత్యేక కార్యాచరణ, ప్రణాళిక
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాంచీ నుంచి ఉన్నతాధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

వివరాలు 2లో..

హైదరాబాద్: సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుంది. డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమై నది. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకండి' అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క అధికారులను ఆదేశించారు. ఉదయం ఆయన జార్ఖండ్ రాజధాని రాంచీ నుంచి సమగ్ర కుటుంబ సర్వే వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లుకు పలు సూచనలు చేశారు. సర్వేదశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపో వడం వంటి కొన్ని సమస్యలు తలెత్తా యన్నారు.

# మరో సంకల్ప దీక్ష





- రేవంత్‌రెడ్డి పాలనలో మళ్లీ నిర్బంధాలు
- జాతీయ పార్టీల మెడలు వంచుతం
- రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 29న దీక్ష దివాస్
- 33 జిల్లాలకు ఇన్చార్జులు నియామకం
- డిసెంబర్ 9న మేడ్చల్లో
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
- మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్: కాంగ్రెస్ కంబంధ హస్తాల నుంచి తెలంగాణను విముక్తి చేయడానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన అవసరముందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న నిర్బంధాలు మళ్లీ వచ్చాయన్నారు. తెలంగాణపై కేసీఆర్ దీక్ష చెరగని ముద్ర వేసిందని గుర్తుచేశారు. నవంబర్ 29న దీక్షా దివను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్మీట్ లో కేటీఆర్ మాట్లాడారు. '2009 నవంబర్ 29న తెలంగాణ ఉద్యమం మలుపు తిరిగింది. 'కేసీఆర్ సచ్చుడో…తెలంగాణ వచ్చుడో' అన్న మాట దేశ రాజకీయాలని కదిలిం చింది. ఉద్యమంలో ఉన్న నిర్బంధాలు ఇప్పుడు మళ్లీ కనిపిస్తున్నాయి. కేసీఆర్ స్ఫూర్తితో మళ్లీ జాతీయ పార్టీల మెడలు వంచాల్సిన అవసరం ఉంది. 33 జిల్లా కేంద్రాల్లో, పార్టీ కార్యాలయాల్లో నవంబరు 29న దీక్షా దివాస్ ఘనంగా నిర్వహిస్తం. సీనియర్ నాయకులను ఇన్ ఛార్జ్ లను నియమిస్తున్నం. నవంబర్ 26న సన్నాహక సమావేశాలు ఉంటాయి. 29న నిమ్స్ లో పాలు, పండ్లు పంపిణీ చేస్తం. డిసెంబరు 9న మేడ్చల్ లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ, ఉత్సవాలు నిర్వహిస్తం. అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తు న్నం. కేసీఆర్ హాజరుకారు. ఇవి మేం ఆయనకు కృతజ్ఞత చెప్పుకునే కార్యక్రమాలు' అని కేటీఆర్ తెలిపారు.

## 'మన్ కీ బాత్'లో పిచ్చుకల కనుమరుగుపై
# ప్రధాని మోదీ ఆవేదన

- 'మన్ కీ బాత్' 116వ ఎపిసోడ్ ప్రసారం
- పట్టణీకరణ కారణంగా పిచ్చుకలు కనుమరుగవుతున్నాయన్న ప్రధాని
- జీవ వైవిధ్య నిర్వహణలో పిచ్చుకల కీలకపాత్ర
- అందుకే వాటి జనాభాను తిరిగి పెంచాల్సిన అవసరం ఉందన్న మోదీ



:'మన్ కీ బాత్' 116వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా జీవ వైవిధ్య నిర్వహణలో కీలకపాత్ర పోషిం చే పిచ్చుకల కనుమరు గుపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణీకరణ కారణంగా పిచ్చుకలు తగ్గిపోయినట్లు పేర్కొ న్నారు. పట్టణీకరణ పెరిగిన కొద్దీ పిచ్చుకలు కనుమరుగవుతూ వచ్చాయని, ఇప్పుడు పట్టణాల్లో ఎక్కడా పిచ్చుకలు కనిపించడం లేదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి వాటి

వివరాలు 2లో..

# అబద్ధాలు చెప్పడంలో సీఎం రేవంత్‌కు PHD ఇవ్వాలి



హైదరాబాద్ ఆరు గ్యారంటీల మోసాన్ని గ్రహించి మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఓడించారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు, సీఎం రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి బుద్ధి తెచ్చుకోవాలని, వందరోజుల్లో అమలు చేస్తామన్న 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బాండ్ పేపర్ మీద రాసిచ్చి,

వివరాలు 2లో..

## కమెడియన్ అలీకి ఊహించని షాక్..
# అక్రమ నిర్మాణాలపై నోటీసులు!

- చిక్కుల్లో సినీ నటుడు అలీ.. ఫామ్ హౌస్ కట్టుకోవడంలో తప్పు లేదు.. కానీ..
- వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ మండలం ఎక్మామిడిలోని అలీ ఫామ్‌హౌస్‌లో అక్రమ నిర్మాణాలు
- నోటీసులు ఇచ్చిన గ్రామ కార్యదర్శి శోభారాణి
- వెంటనే అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని నోటీసులు

వివరాలు 2లో..



# లంచం కేసుపై వివరణ ఇవ్వండి

## గౌతమ్ అదానీ,సాగర్ అదానీకి ఎస్ఈసీ ఆదేశం



సోలార్ ప్రాజెక్టులు దక్కిం చుకోవ డానికి లంచాలు ఇచ్చినట్టు అమెరికాలో నమోదైన కేసుపై వివరణ ఇవ్వాలని యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు ఛైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్‌లకు సమన్లు పంపింది. సోలార్ ప్రాజెక్టుల కోసం మనదేశంలోని కొన్ని

వివరాలు 2లో..

# విశాఖ రైల్వేజోన్‌కు ముందడుగు

- 12 అంతస్తుల్లో జీఎం కార్యాలయ నిర్మాణం
- రూ.149 కోట్లతో టెండర్లు పిలిచిన రైల్వేశాఖ
- రెండు సంవత్సరాల్లో పూర్తిచేయాలని గడువు
- రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



వివరాలు 2లో..


## విజయవాడ 'మేయర్'కు పదవీ గండం ..
# పార్టీని వీడుతున్న వైకాపా కార్పొరేటర్లు

పీఠంపై కూర్చుని మూడున్నరేళ్లు దాటింది

నాలుగేళ్ల నిబంధన తొలగిస్తే వెంటనే అవిశ్వాసం

తెదేపా, జనసేన, భాజపాలోకి చేరిన 11 మంది

విజయవాడ నగరపాలక సంస్థలో మేయర్‌కు పదవీ ముప్పు తప్పేలా లేదు. ఎన్నికలకు ముం దు నగరపాలక సంస్థలో 49 మంది కార్పొరేటర్లతో ఉన్న వైకాపా బలం ప్రస్తుతం 38కి తగ్గిపోయింది. వీరిలోనూ మరో



వివరాలు 2లో..

## సుప్పినీ… సుద్దపూస అంటూ జగన్ కు
# ఐదు పాయింట్లతో కౌంటర్ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్

- కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందన్న జగన్
- మూడు విడతల ఫీజు రీఎంబర్స్ మెంట్ చేయలేదని ఆరోపణ
- చెత్త పాలన మీది అంటూ ఏకిపారేసిన నారా లోకేశ్
- నా నెత్తిన రూ.6,500 కోట్ల బకాయిలు పెట్టారంటూ ఆగ్రహం

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమా డుతోందని, మూడు విడతల ఫీజు రీఎంబర్స్ మెంట్ చేయకపో వడంతో విద్యార్థులు చదువు మానుకోవాల్సి వస్తోందని వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియాలో



వివరాలు 2లో..

# నవంబర్ 25 ఢిల్లీకి సీఎం రేవంత్



సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీబాట పట్టనున్నారు. నవంబర్ 25న హస్తినకు వెళ్లనున్న ఆయన కాంగ్రెస్ హైకమాండ్ తో భేటీ అవుతారు.

వివరాలు 2లో..

# అబద్ధాలు చెప్పడంలో సీఎం రేవంత్‌కు PHD ఇవ్వాలి

- మొదటి పేజీ తరువాయి

దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి ప్రజలను మోసం చేశారని.. అబద్ధాలు చెప్పడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పీహెచ్డీ ఇవ్వాలని సెటైర్ వేశారు. 2024, నవంబర్ 24న కరీంనగర్‌లోని హుజురాబాద్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. హుజురాబాద్‌లో 18500 మందికి కేసీఆర్ దళిత బంధు మంజూరు చేశారని.. వీరిలో కొందరికి ఆగిపోయిన ఐదు లక్షలు ఇవ్వమంటే వారిపై పోలీసులతో దాడి చేసి లాఠీ చార్జ్ చేయించారని ఫైర్ అయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి దళితులకు చేసే మేలు ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికే విడుదలైన దళిత బంధు డబ్బులను వాళ్లకు అందించాలని డిమాండ్ చేశారు. 2024, జులై 19న లగచర్లలో ఫార్మాసిటీ అంటూ ప్రభుత్వం గెజిట్ ఇచ్చింది.. కానీ లగచర్లలో ఫార్మాసిటీ కాదు ఇండస్ట్రియల్ కారిడార్ అంటూ ఇప్పుడు సీఎం మాట మార్చాడు.. ఇప్పుడు నీవు ఇచ్చిన గెజిట్‌పైనే అబద్ధాలు ఆడుతున్నావని విమర్శించారు.ప్రజలకు క్షమాపణ చెప్పి ఆ గెజిట్ వెనక్కి తీసుకున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించాలని.. ఆ జీవో రద్దు చేసి కొత్త గెజిట్ ఇస్తేనే ప్రజలు నమ్ముతారని అన్నారు.ల గచర్లలో పచ్చని పంటలు పండే భూములను తొండలు గుడ్డు పెట్టని భూములుగా రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం కూలిపోయిందని చెబుతున్న ప్రభుత్వం.. 20 టీఎంసీల నీటిని అదే ప్రాజెక్టు నుంచి హైదరాబాద్ కు ఎలా తీసుకోస్తోందని నిలదీశారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగం కాదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని
39 కాంపోనెంట్లలో మేడిగడ్డ అనేది ఒక కాంపోనెంట్ మాత్రమేనని.. అందులో రెండు పిల్లర్లకు మాత్రమే డామేజ్ జరిగిందని.. కానీ దీన్ని కొండంత చేసి గోబెల్ ప్రచారం చేశారని సీరియస్ అయ్యారు. హుజురాబాద్ లో దళిత సోదరులపై పెట్టిన అక్రమ కేసులను ఖండిస్తున్నామని.. దళిత బంధు అకౌంట్ ల ఫ్రీజింగ్ ఎత్తివేసి వారికి డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9 నుంచి జరిగే అసెంబ్లీలో దళితుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు.

# సుప్పినీ... సుద్దపూస అంటూ జగన్ కు ఐదు పాయింట్లతో కౌంటర్ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

ధ్వజమెత్తడం తెలిసిందే. దీనిపై ఏపీ విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ అంశాల వారీగా ఐదు పాయింట్లతో బదులిచ్చారు.

1. చిన్న పిల్లల చిక్కీ డబ్బులు సైతం ఎగ్గొట్టిన సుప్పిని తాను సుద్దపూసని అనడం విచిత్రంగా ఉంది జగన్ గారు! గుడ్లు, చిక్కీలు మొదలుకొని ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిల వరకూ మీరు నా నెత్తిన పెట్టి పోయిన బకాయిలు అక్షరాలా రూ. 6,500 కోట్లు. ఫీజు మొత్తం కడతానని చేతులెత్తేసిన చెత్త పాలన మీది. ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో ఫుట్ బాల్ ఆడుకుంది మీరు.

2. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతారాహిత్యంగా ఉండి ప్రతిపక్షంలోకి రాగానే విలువలు వల్లించడం మీకే చెల్లింది సుప్పిని జగన్ గారు. విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టి మోసం చేసిన కారణంగానే సర్టిఫికెట్లు రాక లక్షలమంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది.

నేను యువగళం పాదయాత్ర చేసేటప్పుడే మీ నిర్వాకాన్ని విద్యార్థులు నా దృష్టికి తెచ్చారు. వారికి ఇచ్చిన హామీ మేరకు ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని సమస్య పరిష్కరించాం. గత ప్రభుత్వ బకాయిలను విడతలవారీగా చెల్లిస్తామని, విద్యార్థుల సర్టిఫికెట్లను తక్షణమే అందజేయాల్సిందిగా కళాశాలలను ఆదేశించాం. ఇకపై ఫీజు రీయింబర్స్ మెంట్ సొమ్మును నేరుగా కళాశాలలకు చెల్లించేలా ఇటీవలే నిర్ణయం కూడా తీసుకున్నాం.

3. అర్ధరాత్రి ఆత్మలతో మాట్లాడి ఉదయం నిర్ణయాలు తీసుకుని గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు. మీ అనాలోచిత, అవినీతి విధానాల కారణంగా గత ఐదేళ్లలో రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో 4 లక్షలమంది విద్యార్థులు తగ్గిపోయిన విషయం వాస్తవం కాదా?

ఉపాధ్యాయులు, విద్యార్థులను సిద్ధంగా చెయ్యకుండానే సిబిఎస్ఈ పరీక్షా విధానం తీసుకొచ్చారు. మేం అధికారంలోకి వచ్చాక సీబీఎస్ఈ పరీక్షా విధానంలో నిర్వహించిన పరీక్షల్లో 90శాతం మంది ఫెయిలయ్యారు. నీ నిర్ణయాలు బ్లైండ్‌గా ఫాలో అయితే ఆ పిల్లలు అంతా బోర్డు పరీక్షల్లో తప్పి డిప్రెషన్లోకి వెళ్లేవారు.

ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం పెంచకుండా, టోఫెల్, ఐబీ శిక్షణ ఇచ్చేవారు లేకపోయినా అమలు చేసామని డబ్బా కొట్టుకోవడం. ఇలా ఒక్కటేంటి విద్యా వ్యవస్థను నాశనం చేసిన పాపం మీదే జగన్ గారు.

4. నాడు - నేడు అంటూ పబ్లిసిటీ పీక్‌కు తీసుకెళ్లారు కానీ విషయం వీక్ అని తేలింది. నా క్షేత్రస్థాయి పర్యటనల్లో కనీసం పిల్లలు కూర్చోడానికి బల్లలు, తాగునీరు, టాయ్ లెట్లు లేని పాఠశాలలు దర్శనమిస్తున్నాయి. ఇక ట్యాబులు ఇంటికి ఇవ్వడం వలన జరుగుతున్న అనర్థాలను మీరు నేరుగా తల్లితండ్రులను అడిగి తెలుకోవచ్చు. అందుకే మేము స్కూళ్లలోనే పిల్లల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.

5. రాష్ట్రంలో గత ఐదేళ్లలో మీ వల్ల భ్రష్టు పట్టిన విద్యారంగాన్ని గాడిన పెట్టడం మా బాధ్యత. మీరు చేసిన విధ్వంసాన్ని ఒక్కొక్కటిగా సరిచేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం.

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టులను మెగా డీఎస్సీతో భర్తీచేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించాం. విద్యార్థులు, తల్లిదండ్రులకు ఇబ్బంది లేకుండా విద్యాదీవెన, వసతిదీవెన స్థానంలో పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేసి తీరుతాం.

లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు భ్రమింపజేసే కనికట్టు విద్యలో మాస్టర్స్ చేసిన మీకు విద్యారంగంలో మేం చేస్తున్న మంచిపనులు కన్పించకపోవచ్చు. ఎవరేమనుకున్నా రాబోయే ఐదేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశానికే తలమానికంగా తీర్చిదిద్దాలని చంద్రబాబుగారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం సంకల్పించింది. మీలాంటి మారీచులు ఎంత తప్పుడు ప్రచారం చేసినా విద్యారంగ సంస్కరణల విషయంలో మా అడుగు ముందుకే!

# విశాఖ రైల్వేజోన్‌కు ముందడుగు

రైల్వే శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. ఏళ్లుగా ఊరిస్తున్న దక్షిణకోస్తా రైల్వేజోన్ ఏర్పాటుకు కీలక ముందడుగు పడింది. విశాఖ కేంద్రంగా జోన్ కార్యకలాపాల కోసం భవనాల నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్లు ఆహ్వానించింది. జోన్ ప్రధాన కార్యాలయంగా భావించే జనరల్ మేనేజర్ కార్యాలయ సముదాయాన్ని బి1ంబి2ంజీం9 (బేస్‌మెంట్ 1, 2, గ్రౌండ్, 9 అంతస్తులు)గా నిర్మించడానికి రైల్వేశాఖ టెండర్లు ఆహ్వానించింది.రూ.149 కోట్లతో 24 నెలల్లో (రెండు సంవత్సరాల్లో) పూర్తిచేయాలని నిర్ణయించిన ఈ ప్రాజెక్టుకు డిసెంబరు 2 ఉదయం 11 గంటలకు ప్రీ బిడ్డింగ్ కాన్ఫరెన్స్ ఉంటుంది. డిసెంబరు 13 నుంచి 27వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు బిడ్లను స్వీకరిస్తారు. బిడ్లు దాఖలు చేసేవారు రూ.76 లక్షలు ఈఎండీగా చెల్లించాల్సి ఉంటుంది. జాయింట్ వెంచర్‌గా నూ ఈ-టెండర్లు దాఖలు చేసుకోవచ్చు. మాన్యువల్ టెండర్లను మాత్రం అనుమతించరు. ఈ విషయాలను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్‌లో వెల్లడించారు.

### జాప్యం చేసిన వైకాపా సర్కారు

విశాఖలోని ముడసర్లోవ వద్ద రైల్వే సొంత స్థలంలో జోనల్ కార్యాలయ సముదాయం రూపుదిద్దుకోనుంది. ఇక్కడ రైల్వేశాఖకు 52 ఎకరాల స్థలం ఉండగా, సుమారు పదెకరాల్లో కొత్త భవనాలు నిర్మించనున్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం ఈ స్థలాన్ని రైల్వేకు అప్పగించకుండా తీవ్ర జాప్యం చేసింది. నిజానికి 2019 ఫిబ్రవరిలోనే కేంద్ర ప్రభుత్వం దక్షిణకోస్తా రైల్వేజోన్ ప్రకటన చేసింది. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం శంకుస్థాపన చేయిస్తామని హడావుడి చేసిందే తప్ప, పురోగతి లేదు. చివరకు ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాకే స్థల సమస్యను పరిష్కరించి భవనాల నిర్మాణానికి టెండర్లు పిలిచింది. భవనాలు నిర్మించి, సిబ్బందిని నియమించి, పూర్తిస్థాయిలో పనులు ప్రారంభించేందుకు 2-3 ఏళ్ల సమయం పట్టనుంది.

### శంకుస్థాపన ఎప్పుడు?

ఈ నెల 29న ప్రధాని మోదీ విశాఖ పర్యటన సందర్భంగా పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. కానీ, అందులో రైల్వేజోన్ లేదు. దీనికి తర్వాత ప్రత్యేకంగా శంకుస్థాపన చేస్తారని సమాచారం.

### విశాఖలోని ముడసర్లోవ వద్ద రైల్వే జోన్ భవనాలు నిర్మించే స్థలం

### విభజన హామీల్లో ఇదొకటి

విభజన చట్టం 13వ షెడ్యూల్‌లో ఇచ్చిన హామీ మేరకు కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా దక్షిణ కోస్తా రైల్వేజోన్‌ను ఏర్పాటు చేస్తోంది. 2019 ఫిబ్రవరి 27న అప్పటి రైల్వేమంత్రి పీయూష్ గోయల్ దీనిపై అధికారిక ప్రకటన చేశారు. ప్రస్తుతం ఉన్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతో కలిపి ఈ జోన్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. వాల్తేర్ డివిజన్‌ను రెండు భాగాలుగా విభజిస్తామని చెప్పారు. ఇందులో ఒక భాగాన్ని దక్షిణ కోస్తా రైల్వేజోన్‌లో చేర్చి దాన్ని విజయవాడ డివిజన్‌లో విలీనం చేస్తామని ప్రకటించారు. వాల్తేరు డివిజన్‌లోని మిగిలిన భాగాన్ని తూర్పు కోస్తా రైల్వేజోన్ పరిధిలోని రాయగడ డివిజన్ ప్రధానకేంద్రంగా ఏర్పాటుచేస్తున్న కొత్త డివిజన్‌లో చేరుస్తామని చెప్పారు. ఇక దక్షిణమధ్య రైల్వేలో హైదరాబాద్, సికింద్రాబాద్, నాందేడ్ డివిజన్లు మాత్రమే మిగులుతాయని వెల్లడించారు. తర్వాత జోన్‌కు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయడానికి, ప్రణాళికలు రూపొందించడానికి విశాఖపట్నం కేంద్రంగా ఒక ప్రత్యేక అధికారిని నియమించింది. 2020-21 బడ్జెట్‌లోనే దక్షిణ కోస్తా రైల్వేజోన్, రాయగడ డివిజన్ల ఏర్పాటును బడ్జెట్‌లో చేర్చి రూ.170 కోట్లు కేటాయించారు. తర్వాత రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఈ జోనల్ ప్రధాన కార్యాలయానికి భూమి ఇవ్వకపోవడంతో ప్రాజెక్టు పెండింగ్‌లో పడిపోయింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ భూమి సమస్యను పరిష్కరించడంతో ఇప్పుడు మళ్లీ ప్రాజెక్టు పట్టాలెక్కుతోంది. అక్టోబరు 24న కేంద్ర మంత్రివర్గం అమరావతికి కొత్త రైల్వేలైన్ మంజూరుచేసిన సమయంలో రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్ మాట్లాడుతూ రైల్వేజోన్ సమస్యలు పరిష్కరించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం డీపీఆర్ ఖరారవుతోందని చెప్పారు. అంతకుముందు అక్టోబరు 7న అశ్వినీవైష్ణవ్‌తో చంద్రబాబు సమావేశమై రైల్వేజోన్ పరిష్కార అంశంపై చర్చించారు. ఆ తర్వాతే పరిణామాలు చకచకా ముందుకు సాగాయి.

### ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారం: రామ్మోహన్ నాయుడు

విశాఖ రైల్వేజోన్ కార్యాలయ నిర్మాణానికి టెండర్లు పిలవడం పట్ల పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సమర్థ నాయకత్వం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల కోరిక, మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణకోస్తా రైల్వేజోన్ సాకారమవుతోంది. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ జోన్ కార్యాలయ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఇది ఎన్డీయే ప్రభుత్వం వేసిన గొప్ప ముందడుగు" అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు.

# కమెడియన్ అలీకి ఊహించని షాక్.. అక్రమ నిర్మాణాలపై నోటీసులు!

అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని సినీ నటుడు అలీకి నోటీసులిచ్చారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం ఎక్మామిడి గ్రామ పంచాయతీ పరిధిలో సినీ నటుడు అలీకి ఫామ్ హౌస్ ఉంది. ఆ ఫామ్ హౌస్‌ను అనుమతులు లేకుండా నిర్మించారని, అంతేకాకుండా ఫామ్ హౌస్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టారని గ్రామ పంచాయతీ తేల్చింది. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టారని గ్రామ సెక్రటరీ శోభారాణి అలీకి నోటీసులు జారీ చేశారు. ఎక్మామిడి గ్రామ పంచాయతీ పరిధిలో అలీ కొంత వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. వ్యవసాయ కూలీల సాయంతో అలీ ఈ వ్యవసాయ క్షేత్రంలో పంటలు, పండ్ల తోటలు సాగు చేశారు. ఈ అగ్రికల్చర్ ల్యాండ్ లోనే ఫామ్ హౌస్ కట్టుకుని అడపాదడపా అక్కడికి వెళ్లి సేద తీరాలని అలీ భావించారు. అనుకున్న ట్టుగానే అక్కడ ఫామ్ హౌస్ కట్టుకున్నారు. ఇప్పుడు ఆ ఫామ్ హౌస్‌పై, ఆ ఫామ్ హౌస్‌లో చేపట్టిన నిర్మా ణాలపై ఆరోపణలు వచ్చాయి. గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా ఇష్టాను సారం అలీ తన ఫామ్ హౌస్‌లో నిర్మాణాలు చేపట్టారనేది ప్రధాన ఆరోపణ. ఈ నిర్మాణాలపై అలీ వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులను ఫామ్ హౌస్ చూసుకుంటున్న వ్యక్తికి అందజేశారు. ఈ నోటీసులపై అలీ ఎలా స్పందిస్తారో తెలియాల్సి ఉంది. టాలీవుడ్‌లో కొందరు సినీ ప్రముఖులకు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఫామ్ హౌస్‌లు ఉన్న సంగతి తెలిసిందే. షూటింగ్ గ్యాప్ లో కుటుంబంతో కలిసి ఆ ఫామ్ హౌస్ ల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో సినీ ప్రముఖులు సేద తీరుతుంటారు. ఇంకొందరు పార్టీలు కూడా చేసుకుంటూ ఎంజాయ్ చేస్తుంటారు.

# ఈ నెల 29న విశాఖలో ప్రధాని మోదీ పర్యటన

ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి వస్తున్నారు. ఈ నెల 29న ఆయన విశాఖలో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా విశాఖ నగరంలో ప్రధాని మోదీ రోడ్ షో, బహిరంగ సభకు హాజరుకానున్నారు. ప్రధాని వస్తుండడంతో, ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. సాయంత్రం 4.30 గంటలకు ఆంధ్రా వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్ లో మోదీ సభ ఏర్పాటు చేశారు. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్, ఇతర ప్రాజెక్టులకు ఈ సభ నుంచి మోదీ శంకుస్థాపన చేయనున్నారు.

# నవంబర్ 25 ఢిల్లీకి సీఎం రేవంత్

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో అధికారం చేపట్టి ఏడాది పూర్తికావస్తున్న సందర్భంగా డిసెంబర్ 9న నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలకు ఆహ్వానించనున్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు ఢిల్లీ పెద్దలను ప్రత్యేకంగా పిలువనున్నారు. అలాగే డిసెంబర్ 7లోగా మంత్రివర్గ విస్తరణతో పాటు కార్పొరేషన్ పదవులపైనా కసరత్తు చేస్తారని తెలుస్తోంది.

## 'మన్ కీ బాత్'లో పిచ్చుకల కనుమరుగుపై ప్రధాని మోదీ ఆవేదన

- మొదటి పేజీ తరువాయి

జనాభాను పెంచాల్సిన అవసరం చాలా ఉందని మోదీ గుర్తు చేశారు. చెన్నైలోని కుడుగల్ ట్రస్ట్ పిచ్చుకల జనాభా పెంపు కోసం చేస్తున్న కృషిని ప్రధాని ప్రశంసించారు. ఈ ట్రస్ట్ వారు పిచ్చుకల జనాభా పెంచే ప్రయత్నంలో పాఠశాల పిల్లలను కూడా భాగస్వాములను చేయడం ప్రశంసనీయం అన్నారు. రోజువారీ జీవితంలో పిచ్చుకల ప్రాముఖ్యాన్ని గురించి కుడుగల్ ట్రస్ట్ వారు పిల్లలకు వివరిస్తున్నారని గుర్తు చేశారు.ఇక ఈ తరం పిల్లల్లో చాలా మందికి పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసిన అనుభవం లేదన్నారు. కేవలం వీడియోల్లో, ఫొటోల్లో మాత్రమే వాటిని చూపించాల్సి వస్తోందని మోదీ తెలిపారు. అలాంటి పిల్లలు పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసే రోజు మళ్లీ రావాలని ఈ సందర్భంగా ప్రధాని ఆకాంక్షించారు.

## డేటా ఎంట్రీనే కీలకం..

- మొదటి పేజీ తరువాయి

కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధీకరించుకోవాలని, వారిని అందు బాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయన్నారు. ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ. ప్రణాళిక రూపొందిం చడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

## విజయవాడ 'మేయర్'కు పదవీ గండం .. పార్టీని వీడుతున్న వైకాపా కార్పొరేటర్లు

- మొదటి పేజీ తరువాయి

10 మందికి పైగా కూటమి పార్టీల ప్రజాప్రతినిధులతో మంతనాలు జరుపుతున్నారు. 64 మంది కార్పొరేటర్లున్న నగరపాలికలో మేయర్ పీఠానికి 33 మంది ఉండాలి. ప్రస్తుతం వైకాపాలో ఉన్న వారిలో ఏడుగురు వెళ్లిపోతే మేయర్ కుర్చీ ఆ పార్టీకి దూరమైపోయినట్టే. ఇప్పటికే తెదేపాలో ఐదుగురు, జనసేనలో నలుగురు, భాజపాలో ఇద్దరు చేరిపోయారు. మొత్తం 11 మంది కార్పొరేటర్లు వైకాపాకు దూరమైపోయారు. మరో పది మంది కూటమి పార్టీలతో మంతనాలు జరుపుతున్నారు.విజయవాడలో రాయన భాగ్యలక్ష్మి మేయర్ పదవి స్వీకరించి మూడున్నరేళ్లు దాటుతోంది. నాలుగేళ్ల వరకూ అవిశ్వాసం పెట్టడానికి వీల్లేదనే నిబంధన ఇప్పటివరకూ ఉంది. అందుకే అవిశ్వాసం పెట్టకుండా తెదేపా గత కొంతకాలంగా ఎదురుచూస్తోంది. ప్రస్తుతం నాలుగేళ్ల నిబంధనను సడలిస్తూ రెండున్నరేళ్లకు కుదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన సిద్ధం చేసింది. త్వరలో దీనిని ఆమోదించనున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడలో మేయర్‌పై అవిశ్వాసం పెట్టడానికి కూటమి ప్రజాప్రతినిధులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ నెలాఖరులో నగరపాలక సంస్థలో జరగబోయే కౌన్సిల్ సమావేశం నాటికి మేయర్ పీఠానికి అవసరమైన కార్పొరేటర్ల బలాన్ని సిద్ధం చేసుకుని అవిశ్వాసం పెట్టే యోచనలో ఉన్నట్లు సమాచారం.

### గత ఐదేళ్లూ ఎమ్మెల్యేలతో ఢీ..

వైకాపా నగర ఎమ్మెల్యేలుగా గత ఐదేళ్లు ఉన్న వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణుతో ఆ పార్టీ కార్పొరేటర్లకు ఏమాత్రం పొసగలేదు. సొంత పార్టీ ఎమ్మెల్యేల తీరుకు వ్యతిరేకంగా పలుమార్లు బహిరంగంగానే కార్పొరేటర్లు తమ గళం వినిపించారు. వైకాపా అధిష్ఠానానికి కూడా అనేకమార్లు ఫిర్యాదులు చేశారు. నగరంలో భవన అక్రమ నిర్మాణాలు, అదనపు అంతస్తులకు అనుమతులకు సంబంధించిన వసూళ్ల విషయంలో వెలంపల్లి, మల్లాది విష్ణు, కార్పొరేటర్ల మధ్య విభేదాలు బయటపడ్డాయి. వీరిద్దరికీ వ్యతిరేకంగా కార్పొరేటర్లు రహస్య సమావేశాలను సైతం ఏర్పాటు చేసుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎన్నికల కోసం పెట్టిన ఖర్చులో కనీసం సగం కూడా సంపాదించుకోలేకపోయామని, వారిద్దరే అన్నింటిలో జోక్యం చేసుకుని తమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారంటూ రహస్య సమావేశాల్లో పలువురు కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటనలు వెలుగుచూశాయి.ప్రస్తుతం రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో పాటు వైకాపాకు నగరంలో దిశాదశ లేకుండా పోవడంతో.. కార్పొరేటర్లు ఒక్కొక్కరిగా పార్టీని వీడుతున్నారు. వైకాపాలో ఉన్నా తమకు ఇక రాజకీయ భవిష్యత్తు ఉండదనే నిర్ణయానికి చాలా మంది వచ్చేశారు. ఎలాగూ వచ్చే నగరపాలిక ఎన్నికల్లో కూటమి పార్టీలే గెలవబోతున్నట్లు అంచనాకు వచ్చారు. అందుకే ఇప్పుడే పార్టీ మారితే వచ్చే ఎన్నికల్లో మరోసారి అవకాశం అందుకోవచ్చనే యోచనలో కూటమి ప్రజాప్రతినిధులతో మంతనాలు జరుపుతూ ఒక్కొక్కరిగా వెళ్లి చేరిపోతున్నారు. తెదేపా, జనసేన, భాజపాల్లో తమకు ఎక్కడ రాజకీయంగా అవకాశాలొస్తాయనేది అంచనా వేసుకుని మరీ చేరుతున్నారు.

### కూటమి బలం 24

2021 మార్చిలో జరిగిన నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున 14 మంది గెలిచారు. వీరిలో కేశినేని శ్వేత రాజీనామా చేశారు. మరో కార్పొరేటర్ వైకాపాలో చేరడంతో ఎన్నికల ముందు తెదేపా బలం 12 ఉండేది. ప్రస్తుతం వైకాపా కార్పొరేటర్లు ఒక్కొక్కరిగా తెదేపాలోకి బారులుతీరుతున్నారు. ఇప్పటికే కె.లక్ష్మీపతి, ఉమ్మడి రమాదేవి, మోదుగుల తిరుపతమ్మ, మైలవరపు రత్నకుమారి, అబ్దుల్ అఖీద్ హర్షద్ ఈ ఐదుగురు తెదేపాలో చేరిపోయారు. వీరిలో ఇద్దరు పశ్చిమ, ముగ్గురు మధ్య నియోజకవర్గానికి చెందినవారు.

తెదేపాలో గెలిచి వైకాపాలో చేరిపోయిన మహిళా కార్పొరేటర్ కూడా తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. దీంతో తెదేపా కార్పొరేటర్ల బలం ప్రస్తుతం 18కి చేరింది. విజయవాడలో జనసేనకు గతంలో ఒక్క కార్పొరేటర్ కూడా లేరు. తాజాగా ఉమ్మడిశెట్టి రాధిక, అత్తులూరి రాజ్యలక్ష్మి, మరుపిళ్ల రాజేశ్, మహదేవ్ అప్పాజీరావ్ పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిపోయారు. భాజపాలో కూడా బొల్లా విజయకుమార్, గుడివాడ నరేంద్ర ఇద్దరు కార్పొరేటర్లు చేరారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ పరిధిలో తెదేపా, జనసేన, భాజపా కార్పొరేటర్ల బలం 24కు చేరింది. వైకాపా కార్పొరేటర్లు 38 మంది, సీపీఎం కార్పొరేటర్ ఒకరున్నారు.

# వన సమారాధనలతో ఐక్యత..

- ఆర్యవైశ్య, కుమ్మర ఆత్మీయ భోజన వేడుకల్లో ఎంపీ రఘురాంరెడ్డి
- చెరుకూరి తోటలో మంత్రి పొంగులేటితో కలిసి హాజరు



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం: ప్రతి ఏడాది కార్తీక మాసంలో నిర్వహించే ఆత్మీయ వనభోజనాలతో అందరిలో ఐక్యత పె%శీ%పొందుతుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో నిర్వహించిన ఆర్యవైశ్య వనసమారాధనకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి హాజరై.. అందరినీ ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ..నిత్యం ఉరుకులు.. పరుగుల జీవితంలో ఇలా అందరూ ఒకచోటికి చేరడం ఎంతో ఆనందాన్ని నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పులిపాటి ప్రసాద్, చిన్ని కృష్ణారావు, గుమ్మడవెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అనంతరెడ్డి, స్ఫూర్తి ఓ%శీ% రాధాకృష్ణ, ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ బాయ్, రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బల్లేపల్లి లో కుమ్మర వనభోజనాలకు హాజరు..

నగరంలోని బల్లేపల్లిలో మలీదు జగన్ మామిడి తోటలో నిర్వహించిన కుమ్మర వన భోజనాలకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురా%శీ%రెడ్డి హాజరయ్యారు. సంఘానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని అభయమించ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పద్మశ్రీ వనజీవి రామయ్య, నాయకులు స్ఫూర్తి ఓ%శీ% రాధాకృష్ణ, మొగిలిచర్ల సైదులు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ చేయాలి

- ఆదివాసి సేన రాష్ట్ర నాయకుడు వజ్జా జ్యోతి బసు.



సి కె న్యూస్, పినపాక నియోజక వర్గం నవంబర్ 24,ఇటీవల వికారాబాద్ జిల్లా లగచర్లలో భూ సేకరణ చేయు ప్రక్రియలో భాగంగా హాజరైన అధికారులపై దాడులు జరిగిన విషయం తెలిసినదే. అంతేకాకుండా ప్రధాన నిందితుల్లో ఒకరు. అవసరమైతే ప్రణాళిక ప్రకారం హత్యలు చేయమని చెప్పారని, రాష్ట్రంలో అలజడి సృష్టించాలనుకున్నారని పత్రికల ద్వారా సామాజిక మాధ్యమాల ద్వారా తెలిసిన సంగతి విదితమే. ఈ క్రమంలో ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు వజ్జా జ్యోతి బస్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కొరకు, రాజ్యాంగానుసారం విధులు నిర్వహిస్తూ, చట్టాల అమలు కొరకు నిరంతరం కృషి చేస్తూ, తనదైన ముద్ర వేసుకున్న టువంటి కలెక్టర్ ప్రతిక్ జైన్ ని , అధికారుల శ్రేయస్సు కొరకు, అధికార దాహానికి దూరంగా, ప్రజాపాలన కూ దగ్గరగా, సువిలక్షణ ప్రాంతమైన, ఆదివాసులు ఉండే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఆయననూ ఉన్నతాధికారులు బదిలీ చేయాలనీ అన్నారు.

నేటివరుకు కుడా అధికారుల రక్షణ పైన ఉన్నతాధికారులు, ప్రభుత్వం సరైన నిర్ణయం తీసూకోక పోవడం దారుణం అని, ప్రజాస్వామ్యంలో ప్రజల యొక్క నిరసననూ శాంతియుతంగా తెలిపే పద్ధతులు ఉన్నప్పటికీ, వారిని అహింస వైపు పురిగొల్పిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గనేబోయిన ముత్తయ్య, సోడే రవి కుమార్ దోర, ఇర్పా రవి, జోగ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొత్తగూడెం కు రాష్ట్ర మంత్రి తుమ్మల.

- కూనంనేనితో కలిసి రూ.1.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- రూ.04 కోట్లతో నిర్మించిన గ్రంధాలయ భవనం ప్రారంభోత్సవం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం కొత్తగూడెం లో పర్యటించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో కలిసి చుంచుపల్లి మండలం నందతాండ నుంచి హౌసింగ్ బోర్డు కాలనీ, రాందాస్ తండా, బంజారా కాలనీ మీదుగా వికలాంగుల కాలనీ వరకు రూ. 1.50 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు ఉదయం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం రూ. 04 కోట్లతో నిర్మించిన నూతన జిల్లా గ్రంథాలయాన్ని వారి ప్రారంభించనున్నారు. అనంతరం పలు ప్రైవేటీ కార్యక్రమాల్లో వారు పాల్గొననున్నారు.

# డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీ లో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేజ్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, డిపిఓ చంద్రమౌళి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తాసిల్దార్ లు, డిప్యూటీ తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు మరియు ఎంసీలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను అత్యంత జాగ్రత్తగా ఈనెల 29వ తారీకు లోపు ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తాసిల్దారులందరూ తప్పనిసరిగా రేపు సాయంత్రం లోపు ఇంకా పూర్తికాని గృహాల సర్వేను తప్పకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి చేసిన సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేసినందుకు గాను ఒక్కో డేటా ఎంట్రీ కి ప్రభుత్వం 7 రూపాయలు చొప్పున చెల్లించాలని నిర్ణయించింది. డేటా ఎంట్రీ ప్రక్రియను ఈ 5 పని దినాలలో పూర్తి చేయు విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని, రెండు షిఫ్టులో డేటా ఎంట్రీ ప్రక్రియ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మరియు రెండవ షిఫ్ట్ 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. దానికి అవసరమైన కంప్యూటర్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట కంప్యూటర్ లను 5 రోజులకు అద్దెకు తెచ్చి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ కోసం తాసిల్దార్లు తమ మండలాల్లో లేదా పక్క మండల లోని కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల ల్యాబ్ లను ఉపయోగించుకోవచ్చు అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సర్వే పత్రాలను భద్రంగా భద్ర పరచాలన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో సూపర్వైజర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా సర్వేకు సంబంధించిన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలన్నారు. డేటా ఎంట్రీ చేయడంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు అత్యంత కీలకంగా వ్యవహరించాలన్నారు. కుటుంబాల వివరాలు అంశాల వారీగా ప్రత్యేక ఫార్మేట్లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అంశాల వారిగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్లైన్లో నమోదు చేయాల్సిన బాధ్యత ఆపరేటర్ల పై ఉందన్నారు. ఒక ఆపరేటర్ కు నిర్దేశించింది న కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్లైన్లో వారి వివరాలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలన్నారు. వివరాలు ఆన్లైన్ నమోదు ప్రక్రియను సూపర్వైజర్లు ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. డేటా ఎంట్రీ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# జిల్లాలో మారుమూల గ్రామాల్లో నివసించే వలస ఆదీవాసి ప్రజల సంక్షేమమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజ్



సికే న్యూస్ పినపాక నియోజకవర్గం నవంబర్ 24,అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వేములూరు గ్రామంలో ఆదీవాసి ప్రజలకు రోటరీ క్లబ్,భద్రాచలం వారి సహకారంతో అశ్వాపురం పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్. అశ్వాపురం మండలంలోని వేములూరు, మనుబోతులగూడెం, మల్లయ్య గుంపు,అయితయ్య గుంపు,సంతోష్ గుంపు, నాగేశ్వరరావు గుంపు, గుండ్ల మడుగు వలస గొత్తికొయ గ్రామాలలో నివసించే ఆదీవాసి ప్రజలకు వేములూరు గ్రామంలో అశ్వాపురం పోలీసుల ఆధ్వర్యంలో రోటరీ క్లబ్,భద్రాచలం వారి సహకారంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. మొత్తం 07 గుత్తికోయ గ్రామాల నుంచి సుమారు 400 కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.నిపుణులైన వైద్యులచే వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.అనంతరం అక్కడ ఉన్న యువతకు వాలీబాల్ కిట్లను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగానే తెలంగాణ–చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలలోని ఆదివాసి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని కూడా పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వాతావరణంలో మార్పుల కారణంగా దోమలు అధికమై మలేరియా,డెంగ్యూ లాంటి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు తమ చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిషేధిత సిపిఐ మావోయిస్టులు తమ మనుగడ కోసం ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దని,మావోయిస్టుల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతీ,యువకులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటుకు సహకరించిన రోటరీ క్లబ్ వారికి,వైద్య బృందానికి అశ్వాపురం పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించిన వైద్యులను సన్మానించారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న వారితో ఎస్పీ సహపంక్తి భోజనం చేశారు.అనంతరం మారుమూల గ్రామాలైన మనుబోతులగూడెం మల్లయ్య గుంపు గుత్తి కోయ గ్రామాలను ఎస్పీ సందర్శించారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, ఎస్సైలు తిరుపతి రావు, రవుఫ్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్,భద్రాచలం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా నవీన్ రాథోడ్



భద్రాద్రి కొత్తగూడెం ,సికే న్యూస్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఈరోజు కొత్తగూడెం పట్టణ కేంద్రం నందు ఎన్నుకోగా జూలూరుపాడు మండల పరిధిలోని పాపకోల్లు గ్రామానికి చెందిన నవీన్ రాథోడ్ ను జిల్లా స్పోర్ట్స్ కరాటి అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నవీన్ రాథోడ్ మాట్లాడుతూ తనకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన రాష్ట్ర స్పోర్ట్స్ కరాటి అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి మరియు జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే.




ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఉపాధి కోల్పోయి నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని, అందుకు తగిన చర్యలు చేపట్టడం ద్వారా కార్మికులకు భరోసా కల్పించాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్'లో ఆదివారం జరిగిన ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తృతీయ మహాసభకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మహాలక్ష్మి పథకాన్ని స్వాగతిస్తున్నామని, ఐతే ఈ పథకంతో ఆటో, క్యాబ్ ఇతర ప్రజా రవాణాపై ఆధారపడి స్వయం ఉపాధి పొందుతున్న కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, కుటుంబాలను పోషించు కోలేకు, ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఆటో కార్మికుల భృతి, జీవిత భీమా, పెన్షన్, చెలనాల నుంచి మినహాయింపు, మోటార్ వాహన చట్టం రద్దు, పన్నులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి సౌకర్యాలతో కార్మికులను ఆదుకోవాలని కోరారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం రవాణారంగం లో పనిచేస్తున్న కార్మికులు కేంద్రంపై పోరాడి సాదించుకువలని పిలుపునిచ్చారు. అనాదిగా రవాణారంగా కార్మికులకు ఏఐటీయూసీనే అండగా ఉందని, ఐదు దశాబ్దాలకుపైగా కార్మికులకు ఏఐటీయూసీ యెనలేని సేవలందించింది, ఐటీయూసీ తోనే సమస్యలు పరిస్కారం అవుతాయన్నారు. మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, వి మల్లికార్జున్, నేరెళ్ల రమేష్, ఆటో యూనియన్ నాయకులు మద్రి కృష్ణ, అనిల్, హమీద్, బడుగు భాస్కర్, అబ్బులు, సత్యనారాయణ, కృష్ణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరన్ని ప్రారంభించిన ఎస్పీ.

స్వచ్ఛంద సంస్థలు మారుమూల ప్రాంతాలకు తరలి రావాలి యస్పీ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,అశ్వాపురం మండలం మారుమూల గిరిజన ప్రాంతమైన వేములూరు లో పోలీసుల ఆధ్వర్యంలో ( రోటరీ క్లబ్ భద్రాచలం వారి సౌజన్యంతో) ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రారంభించారు. అన్ని విభాగాలలో నిపుణులైన వైద్యుల బృందం సహాయంతో వివిధ రకాల అనారోగ్య సమస్యల తో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు అనంతరం యస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు ఎల్లప్పుడూ కృషి చేయడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి...



- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 24, విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి ఆలోచనలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తద్వారా తల్లి దండ్రులకు మంచి పేరు తెచ్చేందుకు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం పాల్వంచ లోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహ ఉపాధ్యాయులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు వేడి నీరును అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వసతి గృహంలో బాలికలకు అందిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారిని దాసరి అనసూయ, ఏఎస్సి డబ్ల్యూ ఓ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు...

## పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా అయ్యప్పస్వామి పడి పూజామహెూత్సవం.

- పడి పూజలో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,పాత పాల్వంచ గడియకట్ట లోని మైసమ్మతల్లి దేవాలయంలో శనివారం రాత్రి అయ్యప్పస్వామి పడి పూజను ఘనంగా నిర్వహించారు. పూజారులు పురాణం రామప్ప శాస్త్రి, పురాణం పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పడి పూజా కార్యక్రమాల్లో డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. గురుస్వామి మల్లెల నాగేంద్రం స్వామి ఆధ్వర్యం లో అయ్యప్ప స్వామి భాజా గీతాలు ఆలపించారు. మహిళలు, స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మైసమ్మతల్లి దేవాలయం కమిటీ భాద్యులు మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్, మంగ్యా, మల్లేష్, కిలారి సుజాత, అపర్ణ, శిరీష, రాజ్యలక్ష్మి, రాఘవమ్మ, సీతమ్మ, ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...



- మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి

పెబ్బేరు నవంబర్24 (సి కే న్యూస్)గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు మండల పరిధిలోని సూగురు గ్రామంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ% రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు.రైతులు పండించిన ధాన్యాన్ని వారి పొలాల్లోనే అరబెట్టుకుని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలన్నారు.దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి,డైరెక్టర్ నరసింహ్మ నాయుడు,సితార వెంకటేశ్వర్లు,యువ నాయకులు రాజేష్,స్వామి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకురాలు, యువకులు,హమాలీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్టీ రిజర్వేషన్ ఘనత కాంగ్రెస్ దే..



- తన తండ్రి సురేందర్ రెడ్డి, సీనియర్ నేత నూకల రామచంద్రారెడ్డి ద్వారానే సాధ్యమైంది
- బంజారాల వన సమారాధనలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి

సికె న్యూస్ ప్రతినిధి,రఘునాథ పాలెం: రాష్ట్రంలో ఈరోజు అమలవుతున్న ఎస్టీ రిజర్వేషన్ ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రఘునాథపాలెం పరిధి నాగులమ్మ దేవాలయం ఎదురు మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన బంజారాల వన సమారాధనకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. 1970 దశకం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం కోసం.. అప్పుడు ఎంపీగా ఉన్న తన తండ్రి రామ సహాయం సురేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రిగా ఉన్న నూకల రామచంద్రారెడ్డి విశేష కృషి చేశారని తెలిపారు. అప్పుడు చేసిన కృషి ఫలితం ఇప్పుడు మనం చూస్తున్నామని.. ఆనందం వ్యక్తం చేశారు. లంబాడీలు తొలినుంచీ కాంగ్రెస్ పక్షమేనని గుర్తు చేశారు. ఇటు ఖమ్మం జిల్లాతో పాటు.. అటు మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాల్లోని గిరిజనులతో తమకు విడదీయలేని అనుబంధం ఉందని అన్నారు. అనంతరం బంజారా సంఘం నాయకులు.. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు చక్రవర్తి, మంగీలాల్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, పాపాలాల్, మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్ధన మందిరాల నిర్మాణానికి మంత్రి పొంగులేటి వితరణ



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలోని పలు ప్రార్ధన మందిరాల నిర్మాణానికి ఆదివారం విరాళాలు అందజేశారు. భైరవునిపల్లి గ్రామంలో కాటమయ్య దేవాలయానికి రూ. రెండు లక్షలు, బంగారు మైసమ్మ దేవాలయానికి రూ. 50వేలు, గువ్వలగూడెం గ్రామంలోని గంగమ్మ తల్లి దేవాలయానికి రూ. 50వేలు, మసీదు నిర్మాణానికి రూ. 50వేలను అందించారు. అదేవిధంగా నేలకొండపల్లి గ్రామంలోని కాటమయ్య ఆలయానికి రూ. లక్ష, మంగాపురం తండా సేవాలాల్ గుడికి రూ. లక్షను అందజేశారు. ఈ మొత్తాన్ని మంత్రి పొంగులేటి తన క్యాంపు కార్యాలయంలో ఆయా ప్రార్ధన మందిరాల కమిటీ బాధ్యులకు, నాయకులకు ఇచ్చారు.

## ఎద్యుకేషనల్ హబ్‌లలో వనపర్తికి స్థానం కల్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి...


హర్షం వ్యక్తం చేసిన యువ కాంగ్రెస్ నాయకులు మంగరాయి రాజేష్



పెబ్బేరు నవంబర్24 (సి కే న్యూస్)రాష్ట్రంలో తొలివిడతగా ఏర్పాటు చేయనున్న ఎడ్యుకేషనల్ హబ్‌లలో వనపర్తికి స్థానం కల్పించాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రయత్నించగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతంపై ఉన్న అభిమానంతో ఎమ్మెల్యే కృషితో వనపర్తి జిల్లాకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ రెసిడెన్షియల్ ఆఫ్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆదివారం పెబ్బేరు మండల యువ కాంగ్రెస్ నాయకులు మంగరాయి రాజేష్ ఎమ్మెల్యే మేఘారెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డికి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ... విద్యా ప్రతిగా పేరుగాంచిన వనపర్తి కీర్తి కిరిటాలో మరో అద్భుతం ఆవిష్కృతమైందని అన్నారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలనీ సిఎంను కోరిన ఎమ్మెల్యే.

సిఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించిన కూనంనేని.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 24, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేటుగా, ప్రభుత్వానికి, ప్రజలకు వారిదిగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న జర్నలిస్టులకు నిలువనీడలేని పరిస్థితులు నెలకొన్నాయని, వీరుకు గూడు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాధ్యమైనంత త్వరలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరానని, తన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు.

## మణుగూరు సిపిఎం మండల కార్యదర్శి గా సత్తనపల్లి సాంబశివరావు



సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 24:సిపిఎం మణుగూరు మండల కార్యదర్శిగా సత్ర పల్లి సాంబశివరావు.ను ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు.

కార్యదర్శివర్గంలో కార్యదర్శితో పాటు మరో నలుగురికి చోటు.

15 మందితో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు. సిపిఎం మణుగూరు మండల కార్యదర్శిగా సత్ర పల్లి సాంబశివరావును 19వ మండల మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దొడ్డి నెహ్రూ ఇంటి వద్ద కుంజా కృష్ణకుమారి ప్రాంగణంలో మణుగూరు మండలం మహాసభ నిర్వహించారు. ఈ మహాసభల్లో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ మీడియం బాబురావు జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజ్ రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు మహాసభలో 15 మందితో నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది మండల నూతన కార్యదర్శిగా సత్ర పల్లి సాంబశివరావు కార్యదర్శి వర్గ సభ్యులుగా దామల్ల వెంకన్న మడి నరసింహారావు బొల్లం రాజు పిట్టల నాగమణి మండల కమిటీ సభ్యులుగా ఉప్పతల నరసింహారావు మాచారపు లక్ష్మణరావు ఎస్ సుధాకర్ కుంజా రాజు గుండు భీమయ్య కోంద్రు గౌరీ తోట పద్మ ములకల ఉత్తం పల్లపు నాగేశ్వరరావు పసునూరి సంజీవరెడ్డి లను ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకున్నది

తీర్మానాలకు ఆమోదం పలికిన 9వ మహాసభ

రాబోయే మూడు సంవత్సరాల కాలంలో మణుగూరు మణుగూరు అభివృద్ధికి తీర్మానాలు చేసింది మణుగూరు మున్సిపాలిటీ రద్దుచేసి పంచాయతీలు గా విభజించి ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని, ఓసి 4 సింగరేణి విస్తరణలో భాగంగా భూనిర్వాస్తులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని , తిర్లాపురం రామనుజవరం ప్రజలు భయాందోళన గురవుతున్నారు మూడవసారి నిర్వాహస్థ గ్రామంగా కొండాపురం గ్రామానికి కూడా మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ అందించాలని తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది మణుగూరు నుండి బి టి పి ఎస్ వరకు రైల్వే నిర్మాణంలో భూమి కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని, మణుగూరు నుండి బి టి పి ఎస్ వరకు రైల్వే ట్రాక్ నిర్మాణం పూర్తయ్య వరకు ప్రమాదాలు జరగకుండా రోడ్డు విస్తరింప చేయాలని, అశాస్త్రీయంగా ఉన్న మిషన్ భగీరథ నీటిని ప్రతి ఇంటికి అందజేయాలని మహాసభ తీర్మానాలు ఆమోదించింది సింగరేణి యాజమాన్యం వర్షాకాలంలో ఓబి నీళ్లు మణుగూరులోకి రాకుండా నివారించాలని సింగరేణి యాజమాన్యాన్ని 9వ మహాసభ తీర్మానం చేసింది ప్రపంచవ్యాప్తంగా నిషేధించిన జీవకోటికి హానికరమైన క్రోనో కార్పస్ చెట్లను నివారించాలని మహాసభలో ఆమోదం పలికిన తీర్మానాల అమలు కోసం పార్టీ నూతనంగా ఎన్నికైన మండల కమిటీ ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలను నిర్వహించాలని మహాసభకు హాజరైన నాయకత్వం నూతన కమిటీ స్పష్టం చేసింది

# సీపీఐ(ఏం) మండల మహాసభలు జయప్రదం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శిగా నిమ్మల వెంకన్న



సికె న్యూస్, పినపాక నియోజకవర్గ నవంబర్ 24,ఈనెల 26 న జరిగే సీపీఐ(ఏం) పార్టీ పినపాక మండల 7వ మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలోని సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట రూపకల్పన చేసేందుకే ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల సమగ్ర అభివృద్ధికై, మండలం లోని గిరిజన గ్రామాల అభివృద్ధికై తీర్మానాలు చేయడం జరుగుతుందిన్నారు. ఈ మహాసభలకు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు , జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా, మండల నాయకులు హాజరువుతారని తెలిపారు. కావున మండలంలోని ప్రజలు శ్రేయోభిలాషులు కుంజ కృష్ణకుమారి భవన్ ( జివిఆర్ ఫంక్షన్ హాల్ )లో అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడివి రమేష్, దుబ్బ గోవర్ధన్, నట్టి శంకరయ్య , కల్తి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మంచి నాయకున్ని కోల్పోయింది

-పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 24,

కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుడిని రోడ్డు ప్రమాదం రూపంలో కోల్పోయిందని పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం పినపాక మండలంలో ఆమె పర్యటించారు.ఇటీవల రహదారి ప్రమాదంలో మరణించిన శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని మంత్రి సీతక్క పరామర్శించారు.

వారి స్వగ్రామంకు వెళ్లి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.శ్రీనివాస రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి శ్రీనివాసరెడ్డి కుటుంబంకు అన్ని విధాలుగా అండగా వుంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

# మున్నూరు కాపులు సంఘటితం గా ముందుకు సాగాలి:ఆర్జేసి కృష్ణ



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**మున్నూరు కాపులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితం గా ముందుకు సాగాలని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ సూచించారు.ఆదివారం మధిర మున్నూరు కాపు కులస్థుల వన సమారాధన కార్యక్రమం లో మాజీ ఎం.ఎల్. ఏ.సామినేని ఉదయభాను,కృష్ణ అతిదులు గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు.సామాజికంగా ఎదిగేందుకు రాజకీయంగా రాణించాలని సూచించారు.దీనికోసం రానున్న పంచాయతీ ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థుల ను గెలిపించు కోవాలని పేర్కొన్నారు.సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు.కులబాంధవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. అనంతరం కృష్ణ ను ఘనం గా సన్మానించారు.

# ఖమ్మంలో కుల వివక్షత దారుణం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా కన్వీనర్ బాణోత్ భద్రునాయక్



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, నవంబర్ 24:** మత సామరశ్యానికి చిరునామాగా ఉన్న ఖమ్మం జిల్లాలో కుల వివక్షత జాఢ్యం వెలుగుచూడడం దారుణమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా కన్వీనర్ బాణోత్ భద్రునాయక్ ఆదివారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కరుణగిరి ప్రాంతంలోని ఒక అపార్ట్ మెంటులో మాత్రమే ఇలాంటి ఉదంతం చోటుచేసుకుందని, మరెక్కడా లేదని భావించడం తప్పని ఖమ్మంలోని చాలా ప్రాంతాలలో వెలుగు చూడని కుల వివక్షత దాగిఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడో హైదరాబాదు లేదా కరీంనగర్?, నిజామాబాద్?, మహబూబ్? నగర్? ప్రాంతాల్లో మాత్రమే మత కలహాలు జరగడం, కుల వివక్షత ఘటనలు చోటుచేసుకోవడం చాలా సార్లు మనం గమనించి ఆశ్చర్యపోతున్నాము. నిజానికి ఇది ఖమ్మంలో కూడా ఎప్పటినుండో కానరాకుండా జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంటే చిన్నచూపుకు కారణం గత దశాబ్ద కాలం నుంచి బాగా పెరిగిన బీజేపీ ప్రాభల్యం దీనిని ఖమ్మం జిల్లాలోని కుల ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించడమే కాకుండా, దీనిపై ఒక కార్యచరణను రూపొందించాలని కోరారు. మతతత్వ, కులతత్వ, విక్షను ప్రదర్శిస్తున్న నిందితులను కఠినంగ శిక్షించాలని డిమాండ్? చేశారు.

# వనసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,**ఎటపాక మేడువాయి గ్రామంలోని నక్క వెంకన్న తోటలో భద్రాచలం వెంకటేశ్వర కాలనీ మొదటి లైన్ వారి ఆధ్వర్యంలో కాలనీ వాసుల వనసమా రాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసుల కుటుంబాలు అధిక సంఖ్య లో హాజరై చిన్న పిల్లలకు డాన్స్ బేబీ డాన్స్, ఆటల పోటీలు, పాటల పోటీలు, ఆడవారికి క్విజ్ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గాదె మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించరు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ మాధవ్ కామేశ్వరరావు సురేందర్ గోళ్ళ భూపతిరావు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇద్దరు ప్రముఖులు మాట్లాడుతూ కులాలకు అతీతంగా వన భోజనాల్లో అన్ని కుల మతాలు కలిసి వనభోజనాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని పోదెం వీరయ్య తెల్లం వెంకటరావు అభినందించారు

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియను వేగవంతం చేస్తాం





- మంత్రులు పొంగులేటి,తుమ్మల హామి
- స్థంభాద్రి జర్నలిస్ట్ సోసైటికి మంత్రుల అభినందనలు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ఖమ్మం నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలను అందించే పక్రియను వేగవంతం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,గ్రహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులు స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్ట్ యూనియన్లు టియుడబ్ల్యుజె (ఐజెయు),టియుడబ్ల్యుజె (టి జె ఎఫ్),టిడబ్ల్యుజెఎఫ్(ఫేడరేషన్) ఆధ్వర్యంలో స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటి నూతన పాలకవర్గ సభ్యులు ఆదివారం ఇద్దరు మంత్రులను కలిసింది.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడ్తూ అర్హులైనజర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను వీలైనంత తొందరగా ఇళ్ళ స్థలాలను అందించాలనే క్రతనిశ్చయంతో ఉందన్నారు. ఖమ్మం లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను అందించాలనే సానుకూల ద్రక్పథంతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. ఖమ్మంలో సోసైటి ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు దక్కే విధంగా మూడు యూనియన్లు సమిష్టిగా క్రషి చేయాలని ఈ సందర్భంగా మంత్రులు సూచించారు.ప్రభుత్వం తరుపున ఏలాంటి ఇబ్బందులు ఉన్నతమ ద్రష్టికి తీసుకోస్తే వెంటనే పరిష్కరిస్తామని ఇద్దరు మంత్రులు హామి ఇచ్చారు.జర్నలిస్టుల బ్రంధం కలిసిన వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల వెనువెంటనే ఖమ్మం జిల్లాకలెక్టర్ కు ఫోన్ చేసి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియను వేగవంతం చేయాలని అదేశించారు.మరో మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించారు. సోసైటికి అదనంగా కేటాయించాల్సిన 8 ఎకరాల స్థలం సమస్యను కూడా వీలైనంత తొందరగా పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.మరోసారి యూనియన్ , సోసైటి ముఖ్యులతో భేటి అవుతానని హామిఇచ్చారు ఈ సందర్భంగా ఇద్దరు మంత్రులు జర్నలిస్ట్ సోసైటి కొత్త పాలకవర్గాన్ని అభినందించారు

ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె రాంనారాయణ,జిల్లా శాఖ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్)జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యుడు రాము తోపాటు స్థంభాద్రి హౌజింగ్ సోసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు,ఉపాధ్యక్షులు మైసపాపారావు,డైరెక్టర్లు పివి సత్యనారాయణ,బత్తిని వాసు,అలస్యం అప్పారావు ,కో అప్షన్ మెంబర్ ప్రశాంత్ రెడ్డి,సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకట్రావు(ఆంధ్రజ్యోతి), లింగయ్య(ఈనాడు), పొన్నం శ్రీధర్(ది హిందూ),మామిడాల భూపాల్ రావు(ఎన్ టివి) , మహేందర్(సాక్షిటివి),టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు, నాయకులు మైనోద్దీన్, జనార్ధనాచారి,నామ పురుషోత్తం, సత్యనారాయణ,ఏలూరి వేణు,చెరుకుపల్లి శ్రీనివాస్, కళ్యాణ్,మేడిరమేశ్,గోపాల్ రావు,అర్బన్ ప్రసాద్,శ్రీనివాస్, టియుడబ్ల్యుజె(టిజిఎఫ్)జిల్లా కార్యదర్శి చిత్రారవి, నాయకులు వెంకటరమణ, కోటేశ్వర్ రావు,జగదీశ్ ,రజీనికాంత్,గుద్దేటి రమేశ్ బాబు, రాఘవ, చక్రి, జానిపాష,నాగరాజు,టౌన్ రిపోర్టులు రాంబాబు, సాయి, గోపి,ఉమేశ్ ,రవి, మహిళ జర్నలిస్టులు మధులత,ఈశ్వరీ , ప్రింట్ అండ్ ఎలక్రానిక్ మీడియా ప్రతినిధులు ,వీడియో,ఫోటో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# మీ సహకారంతోనే ఉన్నతస్థాయికి...!



**– కుమ్మరుల వనమహోత్సవంలో మంత్రి పొంగులేటి**

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** ప్రజలందరీ సహకరంతోనే తాను ఉన్నతస్థాయికి ఎదుగుతున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని బల్లేపల్లి మూడవ డివిజన్లోని మలీదు జగన్ వారి మామిడితోటలో శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనమహోరీత్సాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజల ఆశీస్సులు, దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అన్ని వర్గాల లాగానే కుమ్మర కులస్తులు కూడా ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కుమ్మరుల న్యాయపరమైన సమస్యలన్నింటినీ పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాం రెడ్డి కూడా మంత్రి వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు సిలువేరు జనార్ధన్, నాయకులు కోరంపల్లి శ్రీనివాస రావు, చలిగంటి బిక్షమయ్య, దరిపల్లి వీరబాబు, చలిగంటి శ్రీనివాసరావు, మల్లాల రాధాకృష్ణ, ఖమ్మంపాటి రమేష్, దునుకు వేలాద్రి, తిగుళ్ళ వెంకటరమణ, రాజు, సరవయ్య, మహేష్, చందు, హరీష్, శంకర్, వెంకటేశ్వర్లు, వీరబాబు, శ్రీకాంత్, శ్రీనివాసరావు, వెంకటరమణ, వెంకట నారాయణ, వెంకటేశ్వరరావు, బుచ్చి రాములు, చంటి, వెంకటేశ్వర్లు, వీరా శేఖర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అడవి గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలకు బిల్డింగులు కట్టించాలి.

**ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కు న్యూ డెమోక్రసీ పార్టీ తరపున వినతి పత్రం.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,**చర్ల మండలంలో ఆదివాసి గ్రామాలు బక్క చింతలపాడు కొరకడుపాడు కిష్టారం పాడు క్రాంతి పురంలో 2015 నుండి ప్రైమరీ స్కూల్ 50 మంది పై బడి విద్యార్థులతో ఇద్దరు టీచర్లు గుడిసెల లో పాఠశాల నడుపుతున్నారు అక్కడ బిల్డింగ్ లేదు . పూరి గుడిసెలో విద్యాభ్యాసం నడిపిస్తున్నదని ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చర్ల దుమ్ముగూడెం కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ పోరాటాలు చేసి ఐటీడీఏ బిల్డింగ్ సాంక్షన్ చేపించాము కానీ దానికి ఫారెస్ట్ వారు అనుమతులు ఇవ్వడం లేదు కావున తక్షణమే ఏజెన్సీ ప్రాంతంలో లో ఎలాంటి అనుమతులు ఆంక్షలు లేకుండా విద్యార్థుల అభివృద్ధికోసం తక్షణమే బిల్డింగ్ నిర్మించాలని కోరుతూ



భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకు వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణమే అక్కడ స్కూల్ బిల్డింగ్ కట్టించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులు అభిరుచి గల రంగాలను ఎంచుకోవాలి...




- జిల్లా జడ్జి...వసంత పాటిల్... కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,**విద్యార్థినీ విద్యార్థులు ఒక లక్ష్యంతో జీవితంలో స్థిరపడేందు కు కృషి చేయాలని, మొదటినుంచి అభిరుచి గల రంగాలను ఎంచుకొని ఆ దిశగా ముందుకు సాగాలని జిల్లా జడ్జి వసంత పాటిల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహ విద్యార్థిని,విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాల ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించు కోవాలని సూచించారు. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని ప్రత్యేక ప్రణాళికలతో చదువులో రాణించాలని చెప్పారు. అదే విధంగా ఈ రోజుల్లో క్రీడలు కూడా ఎంతో ముఖ్యమైనవి అని క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసమే కాకుండా సమాజంలో ప్రత్యేక గుర్తింపు కోసం దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు అందరూ రోజు తప్పకుండా వార్తా పత్రికలను చదివి మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. ప్రజాసేవ చేయాలంటే ఐఏఎస్ మంచి మార్గమని ఆ దిశగా విద్యార్థులు అందరూ కష్టపడి చదవాలన్నారు.ఉన్నత ఆశయంతో చదివి తమ లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. ఆటల విషయంలో ఒక రోజుతో ఆగకుండా ప్రతిరోజు సాధన చేసి శారీరిక దారుఢ్యాన్ని పెంపొందించు కోవాలని చెప్పారు. ఎగురుతున్న బెలూన్ గమనిస్తూ విద్యార్థులు అందరూ దానిలాగా తమ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని అన్నారు. వసతి గృహాలలో విద్యార్థులందరికీ వారికి కావలసిన ఆట వస్తువులను సమకూరుస్తానని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులు షూటింగ్.ఆర్చరీలలో ఆసక్తి ఉంటే ఆ దిశగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, వివిధ వసతి గృహాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు...

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 24,** ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి 9 గంటలకు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నివసించే యాచకులు, పేదలకు దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ శీతల కాలం కావడంతో గత వారం రోజుల నుండి ఇల్లందు పట్టణంలో చలి తీవ్రత పెరగడంతో రోడ్డు సైడ్ జీవనం కొనసాగించే యాచకులు, పేదలు గన్ని బ్యాగులు ప్లాస్టిక్ కవర్లు కప్పుకొని చలికి వనకడం ఇలాంటి వారిని తరచుగా మనం చూస్తూనే ఉంటాం. అలాంటి వాళ్లు పడే బాధలు వర్ణనాతీతం. అందుకే మేము వారి ఇబ్బందిని గుర్తించి ఇల్లందు ఆర్యవైశ్య సంఘం సభ్యులు అందరం కలిసి వాహనాలపై తిరుగుతూ చలి తీవ్రతకు ఇబ్బంది పడే వారిని గుర్తించి వారికి ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేసామని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలుగా తేలుకుంట్ల రజనీకాంత్, సంకా శ్యామ్, వాసవి క్లబ్ సభ్యులు పుల్లూరు సతీష్ కుమార్, యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్ ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సుమారు వీటి విలువ పదివేల రూపాయలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, కండె రమేష్, యువజన సంఘం అధ్యక్షులు నరేంద్రుల అను, గంధె సురేష్, తాటిపల్లి సుబ్బారావు, అర్వపల్లి గణేష్, రామిడి శంకర్, బోనగిరి రమేష్, గౌరిశెట్టి నగేష్, చందా నాని, జొన్నల ఉపేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం వంతెన మీద రోడ్డు ప్రమాదం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 24,** ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు వేగంగా వెళు తున్న క్రమంలో వాహనం అదుపుతప్పి పడినట్లు తెలుస్తుంది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తుల వివరాలు ఇలా ఉన్నాయి..ఒక యువకుడు చింతలగుడాని కి చెందిన వ్యక్తి కాగా.మరొక వ్యక్తి భద్రాచలం ఏఎంసి కాలనీకి చెందిన వ్యక్తిగా తెలుస్తుంది......ఇద్దరి యువకులో ఒకరు భద్రాచలం రూప ఆటోమొబైల్లో పనిచేయగా మరొకరు భద్రాచలం సంగీత మొబైల్స్ లో పనిచేస్తున్నట్లు సమాచారం...ప్రమాదంలో రూప ఆటోమొబైల్లో పనిచేస్తున్నటువంటి రాజేష్ అన్న యువకుడు మృతి చెందినట్లు తెలుస్తుంది. మరో యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం తదుపరి వివరాలు తెలియాల్సి ఉంది.

# రాజ్యాంగ పరిరక్షణ ఎస్ఎఫ్ఐ బాధ్యత

- రాజ్యం... మతం ఒక్కటి కాదు
- రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో బీజాలు
- సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ కల్పిస్తోంది..
- భారత రాజ్యాంగం మతానికి కాదు... మతోన్మాదానికే వ్యతిరేకం
- భారతదేశం కార్పొరేట్ల రాజ్యమైంది..
- ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు ప్రొఫెసర్ నాగేశ్వర్, వి. కృష్ణయ్య
- 1500 మంది వరకు హాజరు...
- ఆటపాటలతో ఉత్సాహంగా సాగిన సమ్మేళనం



**సి కె న్యూస్ ప్రతినిధి:** రాజ్యాంగ పరిరక్షణ ఎస్ఎఫ్ఐ బాధ్యతని, గాంధీజీ చెప్పినట్లు రాజ్యం.. మతం ఒక్కటి కాదని ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి, ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం బీజాలు వేయాలన్నారు. భారత రాజ్యాంగం మతానికి కాదు... మతోన్మాదానికే వ్యతిరేకమని తెలిపారు. సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ కల్పిస్తోందని తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ ఏచూరి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎస్ఎఫ్ విజయవాడ మహాసభ ఓ నినాదం ఇచ్చింది... 'ఎస్ఎఫ్ఐ స్టూడెంట్ ఈజ్ ఏ కంప్లీట్ స్టూడెంట్' అని నమ్మితే మనం ఎక్కడున్నా ఎస్ఎఫ్ఐ విలువలతో నడుచుకునే అవకాశం లభిస్తుందన్నారు. సమాజం పట్ల స్పందించటమనేది మనకు ఎస్ఎఫ్ఐ నేర్పిందన్నారు. మరో రెండు రోజుల్లో భారత రాజ్యాంగ స్వర్ణోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఈ ఆత్మీయ సమ్మేళనం ఓ చారిత్రకతను సంతరించుకుందన్నారు. ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమానికి బీజాలు వేయాలన్నారు. రాజ్యాంగ విలువలపైన ఎందుకు ఉద్యమం జరగకూడదు అని ప్రశ్నించారు. మతాన్ని విద్వేషంగా వాడుతున్న వారితో ఏ రకంగా ఎస్ఎఫ్ ఉద్యమంలో పోరాడామో... ఇప్పుడు కూడా ఆ మత విద్వేషాలకు వ్యతిరేకంగా ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అంకురార్పణ కావాలన్నారు. మత విద్వేషాలను వ్యతిరేకించే శక్తి రాజ్యాంగానికి ఉందన్నారు. భారతరాజ్యాంగం మతానికి వ్యతిరేకం కాదన్నారు. జస్టిస్ చిన్నపరెడ్డి ఒక తీర్పులో లౌకిక రాజ్యాంగం మతాతీత సమాజాన్ని కాదు... మతాతీత రాజ్యాన్ని కోరుతుందన్నారు. రాజ్యానికి మాత్రం మతం ఉండకూడదన్నారు. గాంధీ మహాత్ముడు ప్రపంచ నాగరికతలో ఎక్కడ కూడా మతం... దేశం ఒక్కటి కాదన్నారని తెలిపారు. రాజ్యాంగ పరమైన ఆలోచనలను కల్పించడానికి ఈ సమ్మేళనం దోహదపడితే ఇదీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణకు బీజాలు వేయాలనేది తన కోరికగా చెప్పారు. 'రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం... రాజ్యాంగం పిలుస్తోంది' సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ ఇచ్చిందన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదాన్ని ఎస్ఎఫ్ఐ ఇచ్చిన రోజు దాని లోతు తెలియకపోవచ్చు కానీ ప్రస్తుత సమాజంలో దాని ఆవశ్యకత ఏంటో బోధపడుతోందన్నారు. ఎస్ఎఫ్ ఉద్యమ సమయంలో భారత రాజ్యాంగంలోని మౌలిక విలువలు... మతం, లౌకికతత్వంపై ఘర్షణ పడ్డామన్నారు. ఇప్పుడు ఆ ఘర్షణ విశ్వరూపం చూస్తున్నామన్నారు. మత విశ్వాసాలున్న ప్రజలందర్నీ తాము వ్యతిరేకించాల్సిన అవసరం లేదు... కానీ మతం ఆధారంగా రాజకీయ సమీకరణాలు, సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని, మతాన్ని జాతీయతతో ముడిపెట్టే ఆలోచనలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మన పోరాటం మతంపైన కాదు..మత ఉన్మాదం పైన అన్నారు. మత విద్వేషంపైనే జరిపే పోరాటంలో ఆఖరికి శ్రీ కృష్ణ పరమాత్మ కూడా కలిసి వస్తాడన్నారు. భగవద్గీత ఏడో అధ్యాయం 21వ శ్లోకంలో శ్రీ కృష్ణుడు 'ఎవరికి ఎవరియందు భక్తి విశ్వాసాలు కలిగి ఉన్నా... వారిలో వారియందు భక్తి విశ్వాసాలను నేనే కల్పిస్తాను.. అర్జున' అన్నారు. క్రీస్తును నమ్మేవాళ్లకు ఏసు పైన, అల్లాను విశ్వసించే వారికి అల్లాపైన విశ్వాసాన్ని కృష్ణుడే కల్పిస్తాడు... ఇక విద్వేషాలకు చోటెక్కడిదీ..? అని ప్రశ్నించారు. 'ఎవరు కరుణతో..దయతో.. నిర్మలమైన మనస్సుతో..' నన్ను సేవిస్తారో వారే నాకు అంత్యంత ప్రీతిపాత్రులని కృష్ణుడు స్పష్టంచేసినట్లుగా వివరించారు. అందుకే మత విశ్వాసాలు కలిగివున్న వారితో కాదు... మత విద్వేషాలు రెచ్చగొట్టే వారితో ఏ రకంగా ఎస్ఎఫ్ ఉద్యమంలో పోరాడామో ఇప్పుడు కూడా మత విద్వేషాల ఆలోచనలకు వ్యతిరేకంగా ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అంకురార్పణ కావాలన్నారు. రాష్ట్రాల రాజకీయ ఉనికి పైన, న్యాయవ్యవస్థ స్వయం ప్రతిపత్తిపైన, భారతీయత భావనపైన దాడి జరుగుతోందన్నారు. ఆర్థిక అసమానతలు రూపుమాయాలని, గంటకు గౌతమ్ అదానీ రూ.1600 కోట్లు సంపాదిస్తున్నారని, కానీ దేశంలో కటిక పేదరికంలో మగ్గేవారు అనేక మంది ఉన్నారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణకు బీజం వేయాలనేది తన కోరికగా చెప్పుకొచ్చారు.లి

**భారతదేశం కార్పొరేట్ల రాజ్యం:వి. కృష్ణయ్య**

మోడీ అధికారంలోకి వచ్చాక భారతదేశం కార్పొరేట్ల రాజ్యంగా మారిందని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి వి.కృష్ణయ్య అన్నారు. ఎస్ఎఫ్ అంటే ఆకాశం ఎంత ఎత్తు ఉందో అంత ఎత్తున ఆలోచించమనే భావోద్వేగం, అధ్యయనం పోరాటం నినాదం...మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని చెప్పిన సిద్ధాంతం అన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం మూడు లక్ష్యాలు ఢిల్లీలో మోడీ వచ్చాక ప్రమాదంలో పడ్డాయన్నారు. భారతరాజ్యాంగాన్ని ఎలా కాపాడుకోవాలో మనందరికీ సీతారాం ఏచూరి విప్పిచెప్పారన్నారు. మోడీ పదేళ్లలో 252 చట్టాలు చేశారని, వీటి ద్వారా దేశంలో కార్పొరేట్ కంపెనీలు మన జీడీపీలు 3.5 ట్రిలియన్ డాలర్స్, 50శాతం కార్పొరేట్ కంపెనీల వాటా అయిందన్నారు. రైతుల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులన్నింటిపై కార్పొరేట్ కంపెనీల పెత్తనమేనని తెలిపారు. ప్రజల చేతుల్లో ఉ ండాల్సిన స్వాతంత్ర్యం ఇప్పుడు ఎవరి చేతుల్లో ఉందని ప్రశ్నించారు. భారత స్టాక్ మార్కెట్లోని 1500 కంపెనీల్లో 50 శాతం కార్పొరేట్ వాటాగా సీతారాం ఏచూరి స్పష్టం చేశారన్నారు. ప్రజలందరి స్వాతంత్ర్యం కార్పొరేట్ స్వాతంత్రంగా మారుతోందన్నారు. ప్రజాస్వామ్యయుతంగా నడవాల్సిన పార్లమెంట్ పది బాడీలన్నీ మోడీ, ఆర్ఎస్ఎస్ ఏ నిర్ణయం చేస్తే ఆ ప్రకారం జరగాల్సిందేనన్నారు. రాష్ట్రాల హక్కులను కూడా హరించి వేస్తున్నారని, చివరకు పంట కాల్వల్లో పారే నీరు కూడా తమ నియంత్రణలో ఉంటుంది, దానికి కావాల్సిన డబ్బులు పంపించమని రాష్ట్రాలకు కేంద్రం అల్టిమేటం జారీ చేసిందన్నారు. దేశంలోని 11 కోట్ల హెక్టార్ల భూములను రెండేళ్లలో డిజిటలైజ్ చేయాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. రాజ్యాంగమైనా ఉంటుందా..? అంటే ఉండకూడదూ అని బీజేపీ, ఆర్ఎస్ఎస్ నిర్ణయించుకున్నాయన్నారు. పెట్టుబడిదారి మార్కెట్ కోసం ప్రపంచాన్ని అణుయుద్ధం వైపు పయనింపజేస్తున్నారన్నారు. సోషలిజం వైపుగా ఈ ప్రపంచాన్ని నడిపించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వామపక్షాలు మినహా మిగిలిన రాజకీయ పార్టీలు అవినీతి చేస్తే తప్ప నడవలేని పరిస్థితి ఉందన్నారు.లి

**1500 మంది హాజరు...**

ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి 1500 మంది వరకు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు, ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా ఉన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, నంది అవార్డు గ్రహీత దేవేంద్ర తదితరులు ప్రసంగించారు. ఎస్ఎస్ఐ పూర్వ విద్యార్థులు ఆలపించిన గేయాలు, చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భారతీయతకు భాష్యం, నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన సీతారాంఏచూరి, జనవిజ్ఞాన వేదిక జీవ పరిణామం తదితర పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. దీనికి ముందు ఎస్ఎఫ్ఐ జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి మాటూరి రామచంద్రరావు సహా అసువులు బాసిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులకు సంతాపం తెలుపుతూ తీర్మానాన్ని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి ఏజే రమేష్ ప్రవేశపెట్టారు. దీనికి ముందు ఎస్ఎఫ్ పతాకాన్ని సీనియర్ పూర్వ విద్యార్థి కొండపల్లి పావన్ ఆవిష్కరించగా... మరో విద్యార్థి ఉన్నం లక్ష్మీనారాయణ రాజ్యాంగ ప్రవేశిక పఠనం ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్ ఎం.సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ ఆత్మీయ సమ్మేళనం కన్వీనర్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, విప్లవ్ కుమార్, అనురాధ, కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షవర్గంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కొనసాగింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల జీతాలు పెంచాలి

- సింగరేణి జెకె 5 ఓసి మేనేజర్ కు వినతిపత్రం
- అందజేసిన టియుసిఐ
- 12 డిపార్ట్ మెంటు లలో కరపత్రాల ఆవిష్కరణ



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 24,**సెంట్రల్ ట్రేడ్ యూనియన్ ఇండియా టియుసిఐ అనుబంధ సంస్థ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, రాష్ట్రకమిటీ దశలవారి పిలుపులో భాగంగా ఈరోజు, ఇల్లందు డివిజన్లో 12 డిపార్టు మెంటులలో దశల వారి పోరాటంకు ముద్రించిన కరపత్రాల ఆవిష్కరణ జరిగింది.అనంతరం జెకె 5 ఓసి మేనేజర్, పులి పూర్ణచంద్రరావుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు 7 సత్సరాలుగ పెరుగకపో వడంవలన కార్మికులు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారంగా జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జెకె సివిల్, డి బ్లాక్, 24 సివిక్, ఏరియా స్టోర్, జిఎం ఆఫీస్, రైల్వే సైడింగ్, గెస్ట్ హౌస్ పార్కు, సోలార్, హైటెక్ కాలనీలలోకరపత్రాలు ఆవిష్కరిస్తూ మాట్లాడిన టియుసిఐ ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు, పాయం,వెంకన్న, మల్లెల,వెంకటేశ్వర్లు,బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు మాట్లాడుతూ సింగరేణిలో పెనాల్టీలను రద్దు చేయాలని, రైల్వే సైడ్ లో పనిచేస్తున్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, లాభాలలో వాటాలో మిగిలిపోయిన కార్మికులకు 5 వేల రూపాయలు సోలార్ తదితర డిపార్ట్మెంట్ కార్మికులకు వెంటనే బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బ్రాంచి అధ్యక్షులు వెంకట భాయ్, రాష్ట్ర నాయకులు మూడు సంజీవ్, కన్వీనియన్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, రాజు,రెడ్డెబోయిన గోపి, షఫీ,ప్రేమ్, చంద్రమోహన్, సుమిత్ర, రామకృష్ణ, రాంబాబు యాకుబ్, అశోక్, హుస్సేన్, రాజేశ్వరి, విజయ, రవి బాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలో క్రీడలకు అధిక ప్రాధాన్యత



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 24:**ఇల్లందు ఏరియా సింగరేణి సంస్థలో క్రీడలకు, క్రీడాకారులకు యాజమాన్యం అధిక ప్రాధాన్యమిస్తుందని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అన్నారు. 2024-25 వార్షిక సంవత్సరంలో నిర్వహించినటువంటి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వార్షికోత్సవం ఘనంగా 24 ఏరియా లోని వై.సి.ఓ.ఎ క్లబ్ నందు శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జి.యం. మాట్లాడుతూ.. 24 ఏరియాలోని రన్స్, గోల్స్ స్టేడియం నందు క్రీడాకారులకు అన్ని ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుద్య%శీ% పెరుగుతుందని, ప్రస్తుతం ఉన్నటువంటి కాలానికి అనుగుణంగా ప్రతి ఉద్యోగి తనకు వెసులుబాటు ఉన్న సమయంలో కచ్చితంగా రోజుకు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని అన్నారు.

అదేవిధంగా సంక్షేమంలో భాగంగా స్థానిక 24 ఏరియా, జెకె కాలనీ గ్రౌండ్ నందు వాకింగ్ ట్రాక్ లను, సెంట్రల్ లైటింగ్, ఓపెన్ జిమ్ లు, పార్క్ లు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, ఇటు ఉత్పత్తిలోనే ఉద్యోగుల సంక్షేమంలో కూడా సింగరేణి సంస్థ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని, కార్మికుల సంక్షేమంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే సింగరేణి సంస్థ మహిళా ఉద్యోగులకు కూడా క్రీడలలో అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారు విధులలోనే కాకుండా క్రీడలలో ప్రతిభ చాటారని వారికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. తదుపరి వివిధ క్రీడల్లో గెలుపొందిన ఉద్యోగులకు అభినందనలు తెలిపి, బహుమతులు ప్రధానం చేశారు. తదుపరి ఇల్లందు ఏరియా క్రీడాకారులు ఏరియా జియంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షులు శివ ప్రసాద్, డిజియం (పర్సనల్) జీవి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కే.సాయి స్వరూప్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మాజీ ఏమ్మెల్యే ఊకె అబ్బాయ్య మృతి కి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,**ఇల్లందు మాజీ శాసనసభ్యులు ఊకే అబ్బయ్య అనారోగ్యం తో హైదరాబాద్ హాస్పిటల్ లో స్వర్గస్తులైనారు.. ఆదివారం సాయంత్రం వారి స్వగ్రామం హనుమంతుల పాడుకు పార్ధివ దేహం చేయరుకోగా విషయం తెలుసుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు వెళ్లి ఆయన ఆత్మకు శాంతి కలగాలి వారి పార్ధివ దేహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రెండు సార్లు ఇల్లందు నియోజకవర్గం నుండి పోటీ చేసే అవకాశం ఇచ్చింది అని 2009లో తెలుగుదేశం పార్టీ నుండి ఏమ్మెల్యే గా అబ్బాయ్య గెలిచారు అని, గిరిజన ప్రాంతంలో వారి కోసం అనేక పోరాటాలు చేశారు అని కార్మిక నాయకుడిగా, సర్పంచ్ గా, 3 సార్లు ఏమ్మెల్యే గా అనేక సేవలు చేశారు అని, ఎంత ఎదిగిన ఒదిగుండే మనశ్వతం ఆయనది అన్నారు . వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని పార్దిస్తున్నట్టు వారు తెలిపారు, అబ్బాయ్య మృతికి సంతాపం తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు ,పాలమాలు బాలకృష్ణ, కారు నర్సన్న, చాందావత్ రమేష్ బాబు, శ్యామ్ తీవరి, చెలిమల బాబు,ఉప్పునూతల రాజేందర్,మాటేలా రత్నాకర్,దాసరి గోపాలకృష్ణ, హైమద్, లింగయ్య, శ్రీహరి, ప్రణయ్, నవీన్, శ్రీవెడ్ తదితరులు ఉన్నారు.

## ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటాం

రెడ్డి సంఘం వన సమారాధనలో రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి మధిర:** ప్రజలందరికీ ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటామని.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. మధిర తునికపాడు వద్ద మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన రెడ్డి సంఘం వారి వనభోజనాలకు వీరు హాజరై.. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి వన సమారాధనలతో అందరిలో ఐక్యత పెరుగుతుందని, ఆరోగ్యకర వాతావరణ%శీ% నెలకొంటుందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా.. కాంగ్రెస్ పాలన సాగుతోందని.. అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు.

డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి..

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మధిర లోని కాంగ్రెస్ జిల్లా నేత డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి వెళ్లారు. అక్కడ తేనీటి విందు స్వీకరించి.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో.. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, రెడ్డి సంఘం బాధ్యులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శీలం వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి, నాయకులు అనంతరెడ్డి, ఉమ్మినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని లో ఒక దగ్గరికి చేరిన కేశ్వాపురం గ్రామస్తులు

**సి కె న్యూస్ ప్రతినిధి**

కూసుమంచి మండలం కేశవపురం గ్రామంకు చెందిన గ్రామస్తులంతా ఆదివారం ఒక దగ్గరికి చేరి తమ కుటుంబం, తమ గ్రామంకు సంబందించిన అనేక అనుభవాలను పంచుకున్నారు. కేశ్వాపురం లో పుట్టినప్పటికీ హైదరాబాద్ లో నివస్తున్న సుమారు 75 కుటుంబాలు ఒక చోటికి చేరటం విశేషం. హైదరాబాద్ లో వివిధ రంగాలలో ఉన్నతులుగా వారు అందరూ హైదరాబాద్ లోని ఆదిబట్ల సమీపంలో ఒక చోట చేరి భవిష్యత్తులో సమాజానికి, తమ గ్రామ అభివృద్ధికి ఏమి చేయాలి అనే దానిపై చర్చించారు.



భవిష్యత్ లో కూడా ఇలాగే అందరం కలిసి వుండాలని నిర్ణయించుకున్నారు.

## నవోదయ మోడల్ పరీక్ష ను సద్వినియోగం చేసుకున్న వివిధ పాఠశాల విద్యార్థులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 24,** స్థానిక సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలంలో నిర్వహించిన నవోదయ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది జిల్లాలోని మణుగూరు, చర్ల, పాల్వంచ , భద్రాచలం ప్రాంతాల నుండి వివిధ పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దాదాపు 60 మందికి పైగా పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా నవోదయ కోచింగ్ చైర్మన్ డా:బి ఎన్ ఆర్ మాట్లాడుతూ ఈ పరీక్షలో ఫస్ట్, సెకండ్ ర్యాంకులను సాధించిన వారికి కోచింగ్ ఉచితం గా ఇవ్వనున్నట్లు తెలియజేసారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించి వారిలో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ నవోదయ మోడల్ పరీక్షను నిర్వహించామన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచం లో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మీరంతా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు ఈ మోడల్ పరీక్ష ఫలితాలను ఈ నెల 28న గురువారం తెలియజేస్తామని డా:" బి.ఎన్.ఆర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవోదయ కోచింగ్ చైర్మన్ డా:బి ఎన్ ఆర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

● బి సి టి యు రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు



సి కె న్యూస్ ప్రతినిధి: బీసీలకు ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీసీ ఉపాధ్యాయ సంఘం బిసిటియు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బిసి ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు రామచంద్ర రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి సి టి యు రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు మాట్లాడుతూ..

బీసీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని,

సర్వీస్ లో ఉన్నత విద్య కొరకు రెండు సంవత్సరముల ఆన్ డ్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు

బీసీ బాలికలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సీట్లు కల్పించాలని,

నెల నెల ఉపకార వేతనాలు ఇవ్వాలని,బకాయిపడిన నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు

పి అర్ సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలుపరచాలని,

317 జీవో ప్రకారం బదిలీ అయిన ఉపాధ్యాయులను స్వస్థలాలకు పంపాలని

బీసీ జనగణన ప్రకారం బీసీల జనాభా ఎంత ఉంటే దమాషా ప్రకారం అంతే మొత్తంలో రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర బి సిటియు వర్కింగ్ ప్రెసిడెంట్లు జి. వీరప్ప..,డి. శ్రీకాంత్ , నల్లగొండ జిల్లా అధ్యక్షులు కె శంకర్ గౌడ్.. మేడ్చల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వై. గోపాలకృష్ణ రాష్ట్ర సలహాదారులు అరుణ , నాగమణి , సంగమేశ్వర రావు, ఎస్ శ్రీనివాస్, ఉమామహేశ్వరి, అచ్యుతరావు, ఉప్పలయ్య శంకరయ్య ,కే శంకర్ తదితరులు పాల్గొన్నారు..

## బైక్ ర్యాలీగా గ్లోబల్ స్కూల్ మైదానంకు చేరుకున్న....ఎమ్మెల్యే బీవీ



ఎమ్మిగనూరు టౌన్, సీకే న్యూస్ ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక వీవర్స్ కాలనీ గ్లోబల్ ఇండస్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న శ్రీభక్త కనకదాసు జయంతిని పురస్కరించుకొని కార్తీక మాస, వనభోజన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి , స్థానిక శాసన సభ్యులు డాక్టర్ బీవీబిజయనాగేశ్వర్‌బిరెడ్డి హాజరయ్యారు. ముందుగా శివ సర్కిల్ నుంచి బైక్ ర్యాలీగా గ్లోబల్ స్కూల్ మైదానంకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు, సభ్యులు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయాన్నే తేనె-నిమ్మరసం కలిపి తాగుతున్నారా?



ఎమ్మిగనూరు సీకే న్యూస్ Lemon with honey water benefits ఎం రోగనిరోధకశక్తి బలోపేతం కావటానికి తేనె(%ంశీఅవఎ%) బాగా ఉపయోగపడుతుంది. ఇందులో విశృంఖల కణాలను, హానికారక బ్యాక్టీరియాను అడ్డుకునే గుణాలు దండిగా ఉంటాయి..తేనెను శుద్ధి చేసినప్పుడు, వెలుగు తగిలినప్పుడు దీనిలోని పుప్పొడి దెబ్బతింటుంది. ఎక్కువ పోషకాలు ఉండేది ఇందులోనే. అందువల్ల ముడి తేనె అయితే మేలు.క్యాల్షియం, ఐరన్, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం వంటి ఖనిజ లవణాలతో పాటు విటమిన్ సి, విటమిన్ బి వంటి విటమిన్లు, ప్రొటీన్లు కూడా ఉంటాయి.ముదురు రంగు తేనెలో యాంటీఆక్సిడెంట్లు ఇంకాస్త ఎక్కువగా ఉంటాయి.ఒక గ్లాసు గోరువెచ్చటి నీటిలో చెంచాడు తేనె, సగం చెక్క నిమ్మరసం కలిపి పరగడుపున తాగితే మలబద్ధకం, ఛాతీ మంట తగ్గుతాయి.ఊబకాయం తగ్గటానికి ఉపవాసం చేసేవారు తేనె, నిమ్మరసం కలిపిన నీళ్లు తాగితే మంచి ఫలితం కనిపిస్తుంది.

మద్యం తాగిన మర్నాడు తలెత్తే తలనొప్పి వంటి సమస్యలకూ తేనె కళ్లెం వేస్తుంది. ఇందులోని ఫ్రక్టోజ్ అనే సహజ చక్కెర కాలేయం మద్యాన్ని త్వరగా విడగొట్టేలా చేస్తుంది. హాయి భావన కలిగిస్తుంది.

చెంచా తేనెకి... చెంచా నిమ్మరసం కలిపి తీసుకుంటే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కలుగుతుంది. ఒక కప్పు హెర్బల్‌టీకి ఒక చెంచా తేనె కలిపి తాగితే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోయి చక్కని డిటాక్సిఫికేషన్ జరుగుతుంది.బరువు తగ్గాలనుకునేవారు చెంచా తేనెకి... అరచెంచా దాల్చినచెక్క పొడి కలుపుకొని తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. పంటిసమస్యల నుంచీ ఉపశమనం కలుగుతుంది. రెండు చెంచాల యాపిల్‌సిడార్ వెనిగర్‌కి ఒక చెంచా చొప్పున తేనె కలిపి తాగితే... సైనస్ అదుపులో ఉంటుందట.

తేనె, గులాబీనీరు వంటి వాటిలోని వ్యాధినిరోధక గుణాలు మచ్చలను దూరం చేస్తాయి. గులాబీ నీరు చర్మంలోని పీహెచ్ స్థాయులను సమన్వయం చేసి, తాజాగా ఉంచుతుంది. ఆరోగ్యమైన, సహజ రంగులో అధరాలుండాలంటే మృతకణాలను తొలగించాలి. అందుకు స్పూను తేనెలో పంచదారను కలిపి సున్నితంగా రుద్దితే మంచి ఫలితముంటుంది..

# ముదిరాజ్ ల చరిత్ర బాహ్య ప్రపంచానికి తెలియజేయండి.

● ఘనంగా జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమం.



న్యూస్ ఇండియా చిలకలూరిపేట నవంబర్ 25 రిపోర్టర్ ప్రత్తిపాటి చిన్న:చిలకలూరిపేట: కార్తీకమాస వన సమారాధన కార్యక్రమంలో భాగంగా పట్టణ ములోని ఓగేరు వాగు కొత్త బ్రిడ్జి వద్ద ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం లో భారీగా ముదిరాజ్ సామాజిక వర్గీయుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముందుగా మహిళలు గోపూజ,ఉసిరి చెట్టు పూజలు చేశారు. ప్రత్యేకంగా సంగీత నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.గాయని, గాయకులు ముదిరాజ్ పాటలతో పాటు సినిమా పాటలతో వీక్షకులను చాలా చక్కగా అలరించారు. ముఖ్యంగా చిన్నపిల్లల కోసం ఏర్పాటు చేసినటువంటి మ్యాజిక్ షో ప్రత్యక్ష ఆకర్షణగా నిలిచింది.వేదికపై పలువురు ముదిరాజ్ పెద్దలు మాట్లాడుతూ చాలా ప్రాచీనమైన కులస్తులని చాలా మంచి చరిత్ర ఉందని ప్రస్తావిస్తూ చరిత్ర మరుగుపడటం వలన చాలావరకు ఇప్పుడు ఉన్నటువంటి ముదిరాజ్ లకి చరిత్ర తెలియదని మన చరిత్ర గురించి తెలుసుకోవాలని. ముఖ్యంగా విశ్వవిజేత అయినటువంటి మాంధాత ముదిరాజ్ వారసులమని, అలాగే త్యాగానికి మారుపేరైనటువంటి పూరురవ ముదిరాజ్ వారసలమన్నారు. ప్రపంచానికి తెలుగు భాషా అందించినటువంటి ధనుంజయ ముదిరాజ్ వారసులమని ఇలాంటి వారసత్వం కలిగినటువంటి ముదిరాజ్ కులస్తులు చాలా ఆత్మ అభిమానం కలిగిన వ్యక్తులని, ఇలాంటి మహానుభావుల ఉన్నటువంటి కులంలో పుట్టడం మన అదృష్టం అని పలువురు ముదిరాజ్ నాయకులు పేర్కొన్నారు. ఐక్యమత్యంతో ఒకే తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండబోయిన ఆంజనేయులు, మద్దిబోయిన శివ, గంజినబోయిన ఈశ్వర్ బాబు, చింతకాయల వెంకట కోటేశ్వరరావు, మాదాసు వెంకట కోటయ్య కనికుట్లశ్రీనివాసరావు, పమిడి రాజ్ కుమార్, కొండేబోయిన నాగేశ్వరరావు,మేకనబోయిన సాంబయ్య,కొండెబోయిన వెంకటరావు,మారుబోయిన శ్రీనివాసరావు,మందలపు సాంబయ్య,శిరమా బుజ్జి, కొండె బోయిన వెంకట్రావు(టొబాకో), కొండె బోయిన రాంబాబు, కట్ట శ్రీనివాసరావు.కొండెబోయినపూర్ణ, టైలర్ శంకర్, వర్జబోయిన శంకర్, కొండెబోయిన విశ్వనాథం, గువ్వల రాజేష్, మద్దిబోయిన శేఖర్, పిట్టల శ్రీనివాసరావు, గంజిని బోయిన వాసు, కొండెబోయిన కోటి, కొండెబోయిన వాసు, చింతకాయల పాండు, నక్క వెంకటేష్, గంజనబోయిన ఈశ్వర్, పుట్టా వెంకట బుల్లోడు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.లో న్యూ మాక్స్ కుంగ్- ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 38వ సౌత్ ఇండియన్ ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ ఛాంపియన్స్ అవార్డు డాక్టర్ . విజయా నిర్మల మెమోరియల్ సారథ్యంలో నిర్వహిస్తున్న భరతనాట్యం, కూచిపూడి పోటీలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మాట్లాడుతూ భరతనాట్యం, కూచిపూడి విద్యార్థులకు మానసిక ఆరోగ్యం మరియు వికాసాన్ని అందిస్తాయని, ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా తెలంగాణ, తమిళనాడు లో ఆర్ట్స్ లో మంచి అవకాశాలు అన్నాయి అని తెలిపారు. 2014-19 లో కూచిపూడి, భరతనాట్యం పైన ప్రత్యేక దృష్టి సారించారు, ఆర్ట్స్ లో ప్రాధాన్యత కోసం అనేక పోటీలు ప్రభుత్వం నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించింది. గత ప్రభుత్వంలో ఏటువంటి అవకాశాలు కల్పించలేదు, మళ్ళీ మన చంద్రబాబు నాయకత్వంలోనే భరతనాట్యం, కూచిపూడి కి మంచి రోజులు వస్తాయని, నావంతు కృషి చేస్తానని తెలిపారు. పోటీలను నిర్వహించిన వారికి కృతజ్ఞతలు తెలిపి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత రాజశిఖమని, ఎన్ ఈ సి కళాశాల చైర్మన్ మిటపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలను పరిశీలించిన కందుల

మార్కాపురం సీకే న్యూస్ మార్కాపురం శివారులోని ఇందిరమ్మ ఫేస్ -1,2 కాలనీలను ఆదివారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు.కాలనీలో నిరుపయోగంగా ఉన్న ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడారు.గృహాలు నిర్మించుకునేందుకు అవసరమైన మౌలిక వసతులపై ఆయన ఆరా తీశారు.కాలనీ సౌకర్యాలకు సంబంధించి కొత్త ఎస్టిమేట్స్ తయారు చేసి తనకు అందజేయాలని హౌసింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కాలనీలో నీరు, రహదారులు, సైడు కాలువలు వంటివి ఏర్పాటు చేస్తే గృహాలు నిర్మించుకుంటామని ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

## సేవ చేయడంలో ముందుంటున్న ఎస్ ఎస్ ఆర్ ట్రస్ట్

● మాటలురాని మూగరోదనతో తల్లడిల్లుతున్న ముదుసలి అవ్వ
● మానవత్వం చాటుకుని అన్నం తినిపించి ,ఆశ్రమంలో చేర్పేందుకు ప్రయత్నం



యర్రగొండపాలెం సీకే న్యూస్ చలిలో వణుకుతు,బిక్కు బిక్కుమంటు ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా ఉన్నా ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన ధీనస్థితిలో ఉన్న ఓ ముదుసలి అవ్వను చూస్తే ఎవ్వరికైన కంట నీరు రాక మానదు.ఏ కొడుకు తల్లిపోషణ భారం అనుకున్నాడో,వృద్ధాప్యంలో,వయసు పై పడిన ఆ అవ్వ అనారోగ్యం బాగలేక గుట్టుచప్పుడుగా తీసుకునివచ్చి నడిరోడ్డుపై ఆంజనేయస్వామి గుడి ప్రక్కన వదిలివెళ్ళాడు.ఆదివారం పాదాచారులకు ఆ అవ్వ ధీనస్థితి కంటపడింది,దీంతో కొందరు జాలితో టిఫిన్ ఆమె ముందు ఉంచి వెళ్ళారు.విషయం తెలుసుకున్న మనం రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ,యస్ యస్ ఆర్ ట్రస్ట్ బృంధం ఆ అవ్వగురించి ఆరా తీసారు.నోటినుండి మాట రాని ఆ అవ్వ సైగలతో తన కడుపు చూపిస్తు ఆకలి వేస్తుందని చెప్పడం విధారకరం. అన్నం తినిపించి,పట్టణంలోని సన్ జో ఆశ్రమ నిర్వహకులతో మాట్లాడి,ఆ అవ్వను ఆశ్రమంలో చేర్పించేందుకు ప్రయత్నించారు. అయితే ఆ ఆశ్రమంలో మహిళలకు వసతులు లేవని,హైద్రాబాదు,గుంటూరు,కడప లలో గల మహిళ,వృద్ధుల ఆశ్రమంలో చేర్పిస్తే సేవలు అందుతాయని తెలిపారు.దీంతొ ఆ అవ్వను ఆశ్రమం కల్పించేందుకు స్వచ్ఛంధ సంస్థ లతొ చర్చించారు.నడవాడానికి చేతకాక ,ఆ అవ్వ పాకుతూ కూర్చున్న చోటు నుండి మరో చోటుకు జరుగుతుండటం చూస్తుంటే ఏ మానవత్వంలేని కర్కషుడే కావాలని వదిలి వెళ్ళినట్లు తెలుస్తుంది.

## అందరూ సమన్వయంతో పనిచేయండి ... అడిషనల్ ఎస్పీ జి. హుస్సేన్ పీరా.

● కోర్టు కానిస్టేబుల్లు , పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో ... అడిషనల్ ఎస్పీ సమావేశం




ఎమ్మిగనూరు సీకే న్యూస్ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, జిల్లా కోర్టు కానిస్టేబుళ్లతో అడిషనల్ ఎస్పీ జి. హుస్సేన్ పీరా సమావేశం నిర్వహించారు. ఈ సంధ్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ డిసెంబర్ 14 వ తేదిన జరిగే లోక్ అదాలత్ లో అందరూ సమన్వయంతో బాగా పని చేయాలన్నారు.వీలైనంత వరకు ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. అధిక సంఖ్యలో కేసులు రాజీ కుదిరేలా న్యాయ శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఎద్దైనా కేసులలో నిందితులను అరెస్టు చేసేటప్పుడు సుప్రీం కోర్టు, హైకోర్టుల నియమ, నిబంధనలు విధి, విధానాలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో సిఐలు ప్రసాద్, రామయ్య నాయుడు, పిపిలు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# పారితోషికంలో నంబర్ -1 దేశీ హీరోయిన్?



కరిష్మా తన్నా చిక్ మరియు స్టైలిష్ లుక్స్

భారతదేశం లో అత్యంత భారీ పారితోషికం అందుకునే కథానాయిక ఎవరు దీపిక- ఆలియా- కత్రిన-కంగన-ఐశ్వర్యారాయ్- అనుష్క శర్మ - సమంత.. వీళ్లలో ఎవరు? గెస్ చేయగలరా? ఒక వేళ వీళ్లు కాకుంటే ఎవరు ఈ ప్రశ్నకు సమాధానం- ప్రియాంక చోప్రా. ప్రపంచం లోని అతిపెద్ద చలనచిత్ర పరిశ్రమల లో ఒకటి బాలీవుడ్. ఈ పరిశ్రమ ప్రతిభావంతులైన నటీనటుల ను నిరంతరం ఉత్పత్తి చేస్తూనే ఉంది. నిజాని కి ఇతర ప్రాంతీయ భాషల తో పోలిస్తే.. బాలీవుడ్ నటీనటుల ఫీజులు చాలా ఎక్కువ. వారిలో కొందరు స్టార్లు ఒక్కో ప్రాజెక్ట్ కి కోట్లు ఆర్జిస్తుండగా.. సహాయ నటులు లక్షల్లో డబ్బు సంపాదిస్తారు. 2023లో అత్యధిక పారితోషికం పొందిన భారతీయ నటీమణుల జాబితా ను పరిశీలిస్తే ఈ జాబితా లో భారతీయ నటి కం అమెరికా కోడలు పేరు హైలైట్ గా నిలిచింది.



### ప్రియాంక చోప్రా జోనాస్

IMDb ప్రకారం.. ప్రియాంక చోప్రా జోనాస్ ఒక్కో సినిమా/సిరీస్ కు రూ. 15 కోట్ల నుండి రూ. 40 కోట్లు వసూలు చేస్తోంది. బాలీవుడ్ లో అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న సమయం లోనే పీసీ అకస్మాత్తుగా హాలీవుడ్ కి వెళ్లిపోయింది. ఇక్కడ తన పై కుట్రలు చేయడంతో ఒక కొత్త దారిని వెతుక్కుంది. ఇటీవల ఈ విషయాలన్నిటినీ మీడియా వేదికగా బహిర్గతం చేసింది పీసీ. హాలీవుడ్ లో పలు సినిమాలు సహా వెబ్ సిరీస్ లలోను నటిస్తోంది. సిటాడెల్ సిరీస్ లో నటించినందు కు పీసీ భారీ ప్యాకేజీ అందుకుందని సమాచారం.

### దీపికా పదుకొనే

పద్మావత్ సినిమాతో 600 కోట్ల క్లబ్ నాయికగా సత్తా చాటింది దీపిక పదుకొనే. ఈ బ్యూటీ 5 జనవరి 1986న జన్మించారు. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటీమణులలో ఒకరిగా వెలుగొందుతోంది. ఒక్కో సినిమాకు రూ. 15 కోట్ల నుండి రూ. 30 కోట్లు తీసుకుంటోంది. ప్రభాస్ సరసన నటిస్తున్న పాన్ ఇండియన్ సినిమా 'ప్రాజెక్ట్ కె' కోసం 20కోట్లు డిమాండ్ చేసిందన్న సమాచారం ఉంది.

### కంగనా రనౌత్

క్వీన్ స్టార్ కంగనా రనౌత్ ఒక్కో సినిమాకు రూ.15 కోట్ల నుంచి రూ.27 కోట్లు వసూలు చేస్తూ దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకుంటున్న నటీమణుల్లో ఒకరి గా గుర్తింపు పొందింది. అయితే ఇటీవల తలైవి- ధడక్ లాంటి ఫ్లాప్ సినిమాల తో రేసు లో వెనకబడింది. ఎమర్జెన్సీ సినిమా ని స్వీయనిర్మాణంలో రూపొందిస్తున్న కంగన తిరిగి ఈ మూవీ తో క్రేజీ కంబ్యాక్ సాధ్యమవుతోందని కలలు కంటోంది.

### కత్రినా కైఫ్

జిందగీ నా మిలేగీ దొబారా స్టార్ కత్రినా కైఫ్ భారతదేశంలో అత్యంత విజయవంతమైన నటీమణులలో ఒకరు. మల్లీశ్వరి చిత్రంతో టాలీవుడ్ కి సుపరిచితమైన ఈ భామ బాలీవుడ్ అగ్ర నాయికగా నేటి కీ హవా సాగిస్తోంది. %×వీణఎ% ప్రకారం కత్రిన ఒక్కో సినిమాకు 15 కోట్ల నుండి 21 కోట్ల రూపాయలు తీసుకుంటుంది.

### ఆలియా భట్

2014 నుండి ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ 100 జాబితా లో కనిపించిన యువనటి ఆలియా భట్. రణ్బీర్ కపూర్ ను వివాహం చేసుకున్న అలియా భట్ ఒక్కో సినిమా కు 10 కోట్ల నుండి 20 కోట్ల రూపాయల వరకు వసూలు చేస్తుంది. ఆర్.ఆర్.ఆర్ తో టాలీవుడ్ కి పరిచయమైంది.

### అనుష్క శర్మ

%×వీణఎ% నివేదిక ప్రకారం.. అనుష్క శర్మ ఒక సినిమాకు 8 కోట్ల నుండి 12 కోట్ల రూపాయల వరకు వసూలు చేస్తుంది. నటి నిర్మాతగా వ్యాపారవేత్తగా సత్తా చాటుతున్నా అనుష్క శర్మ టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ ని పెళ్లాడిన సంగతి తెలిసిందే. ఒక బిడ్డ పుట్టాక సంసార జీవనాన్ని బ్యాలెన్స్ చేస్తూ సినిమాల్లో నటిస్తోంది.

### ఐశ్వర్య రాయ్ బచ్చన్

బాలీవుడ్లో అత్యంత విజయవంతమైన నటీమణులలో ఒకరైన ఐశ్వర్యరాయ్ బచ్చన్ ఒక్కో సినిమాకు రూ.10 కోట్లు తీసుకుంటుంది. పెళ్లి తర్వాత ఐష్ కెరీర్ ఎందుకనో ఆశించిన స్థాయిలో లేదు. చాలా ఫ్లాపుల్ని ఎదుర్కొని రేసు లో పూర్తిగా వెనకబడింది. ఇటీవలే మణిరత్నం పొన్నియన్ సెల్వన్ ఫ్రాంఛైజీలో నటించి తిరిగి నటిగా గొప్ప గుర్తింపు తెచ్చుకుంది.

### నయనతారజి

నయనతార దక్షిణ భారత ఇండస్ట్రీలో అత్యంత ప్రజాదరణ పొందిన మేటి కథానాయిక. తలైవి గా అభిమానం అందుకుంది. షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్'లో నటిస్తూ ఉత్తరాదినా హాట్ టాపిక్ గా మారింది. నయనతార ఒక్కో సినిమా కు 2 కోట్ల నుంచి 10 కోట్ల వరకు తీసుకుంటుంది.

### సమంత రూత్ ప్రభు

సమంతా రూత్ ప్రభు ప్రధానంగా తెలుగు - తమిళ చిత్ర పరిశ్రమలలో పనిచేస్తుంది. ఫ్యామిలీమ్యాన్ వెబ్ సిరీస్ ఘనవిజయంతో అంతా మారింది. ప్రస్తుతం బాలీవుడ్ చిత్రాలకు సంతకాలు చేస్తోంది. పారితోషికం ఒక్కో సినిమా/సిరీస్కు రూ.3 కోట్ల నుంచి రూ.8 కోట్లు అందుకుంటోంది.



షామా సికిందర్ యొక్క అధునాతన పోజులు

# పిక్ టాక్ : బ్లాక్ షర్ట్‌లో క్యూట్ దివి



తెలుగు బిగ్ బాస్‌తో ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ దివి. అంతకు ముందు పలు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేసిన దివికి పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ బిగ్ బాస్‌లో కొన్ని వారాలు ఉన్నా మంచి గుర్తింపు లభించింది. సోషల్ మీడియాలో ఈమె బిగ్‌బాస్ వల్ల మంచి పాపులారిటీ సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. హీరోయిన్‌గా పలు సినిమాల్లో నటించిన ఈ అమ్మడు ఈ మధ్య కాలంలో వెబ్ సిరీస్‌ల్లోనూ నటిస్తూ బిజీగా ఉంది. ఎంత బిజీగా ఉన్న సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసి వార్తల్లో నిలుస్తూ ఉంది.

బిగ్ బాస్ తో వచ్చిన పాపులారిటీతో దివి సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. అంతే కాకుండా సోషల్ మీడియాలోనూ హీరోయిన్స్ రేంజ్‌లో ఫాలోయింగ్‌ను దక్కించుకుంది. ముఖ్యంగా ఈమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో హీరోయిన్స్ రేంజ్‌లో ఫాలోవర్స్ సంఖ్య ఉంది. కనుక ఈ అమ్మడు సోషల్ మీడియాలో స్టార్ అయింది. అయితే హీరోయిన్‌గా మాత్రం ఆఫర్ల కోసం వెయిట్ చేస్తోంది. వెబ్ సిరీస్‌ల్లో, చిన్న సినిమాల్లో ప్రస్తుతం నటిస్తున్న ఈమెకు పెద్ద సినిమాల్లో, ప్రముఖ హీరోల సరసన నటించే అవకాశాలు దక్కడం లేదు, చిరంజీవి ఆఫర్ ఇస్తానంటూ హామీ ఇచ్చి, అన్నట్లుగానే ఛాన్స్ ఇచ్చారు.

చిరంజీవి ఇచ్చిన ఛాన్స్ ఆమె కెరీర్ కి పెద్దగా ఉపయోగపడలేదు. ప్రాముఖ్యత లేని పాత్ర ఇవ్వడంతో పాటు, నటించే స్కోప్ దక్కలేదు. చిరంజీవితో సన్నివేశాలకు ఛాన్స్ దక్కలేదు. ముందు ముందు అయినా ఈ అమ్మడికి టాలీవుడ్ లో పెద్ద హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు మరిన్ని వస్తాయా అనేది చూడాలి. తెలుగు అమ్మాయి కాకుంటే వరుసగా టాలీవుడ్‌లో హీరోయిన్ ఛాన్స్‌లు దక్కించుకునేంత అందం, ప్రతిభ ఉన్న దివికి ఇక్కడి అమ్మాయి కావడమే పెద్ద నేరం అన్నట్లుగా మారింది అంటూ ఆమె ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దివికి ఉన్న అందంతో తెలుగులో కాకుండా ఇతర భాషల్లో ప్రయత్నిస్తే బాగుంటుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలతో వైరల్ అవుతోంది. ఈసారి పెద్దగా స్కిన్ షో చేయకుండానే ఆకట్టుకుంది. బ్లాక్ షర్ట్ ధరించి భలే ఉందే అనిపించింది. లూజ్ హెయిర్‌తో క్యూట్ లుక్ లో బ్లాక్ షర్ట్ తో డిఫరెంట్ లొకేషన్‌లో మేకప్ పెద్దగా లేకుండా తీసుకున్న ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో దివి చాలా బాగుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ ఫోటోలపై మీరు ఒక లుక్ వేయండి.